



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
రాజమండ్రి, చాగల్లు,
నిడదవోలు,
దేవరపల్లి మండలాలకు
విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 9100986584, 9553574250

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 184 విశాఖపట్నం, 3 మే 2025 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.5.00

## అమరావతి పునః ప్రారంభం

- చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది
- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- అమరావతి అంటే ఒకనగరం కాదు... ఒక శక్తి
- 60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు
- ఇవన్నీ ఎపి ప్రగతికి.. వికసిత్ భారత్‌కు పునాదులు




- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నగరంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత.. ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

**అమరావతి (విశాఖ సమాచారమ్) :** ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన



ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని మిగతా 2లో

## చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు



- గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది
- అధికారం చేపట్టాక.. అంధకారం నుంచి పట్టాలకెక్కిస్తున్నాం
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా
- రైతుల త్యాగాలు.. వారి ఉద్యమాలు చారిత్రాత్మకం
- మోడీ డైనమిక్ లీడర్‌షిప్‌తో ఐదోస్థానానికి దేశ ఆర్థిక వ్యవస్థ
- అమరావతి పునర్నిర్మాణ సభలో సిఎం చంద్రబాబు


**అమరావతి :** అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని ...(మిగతా 2లో)

## భారతదేశానికి తలమానికం అమరావతి

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి :** కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కారాలు తెలియచేశారు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు ప్రసాదించాలని పవన్ దేవతామూర్తిని ...(మిగతా 2లో)




## ఏపీలో నేటి నుంచి గ్రూపు 1 మెయిన్స్ పరీక్షలు

- 13 పరీక్ష కేంద్రాలు
- 4,496 మంది అభ్యర్థులు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రారంభం కానున్నాయి. ఈనెల 3న తెలుగు, 4న ఇంగ్లిష్ అర్హత పరీక్షలు జరుగుతాయి. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు మెయిన్స్‌లో ప్రధాన పరీక్షలు జరుగుతాయి. విశాఖపట్నంలో 2, విజయవాడలో 6, తిరు పతిలో 3, అనంతపురంలో 2, పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఏపీపీఎస్సీ వివరించింది. ఉదయం 10 ...(మిగతా 2లో)

## క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు

### చంద్రబాబుతో టెక్ దిగ్గజ సంస్థల భేటీ




**అమరావతి, (విశాఖ సమాచారమ్) :** అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. శుక్రవారం ముఖ్య మంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో టెక్ దిగ్గజాలు ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో దేశంలోనే తొలి -టెక్‌పార్క్‌కు ఏపీ సర్కార్ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026 జనవరి 1న తొలి క్వాంటం వ్యాలీ టెక్‌పార్క్ ప్రారంభం కానుంది. క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. క్వాంటం పరిశోధన, ఆవిష్కరణలతో పాటు- ఏపీని ప్రపంచ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్కార్ ముందు సాగుతోంది. అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటం ...(మిగతా 2లో)




## క్రైస్తవంలోకి మారిన రోజే.. ఎస్సీ హెూదా కోల్పోతారు

- ఎస్సీ, ఎస్టీ చట్టం కింద వారు రక్షణ పొందలేరు
- హైకోర్టు కీలక తీర్పు
- ఓ పాస్టర్ ఫిర్యాదుతో నమోదైన కేసు కొట్టివేత

**అమరావతి:** షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వ్యక్తులు క్రైస్తవంలోకి మారిన రోజే ఎస్సీ హెూదాను కోల్పోతారని హైకోర్టు తేల్చిచెప్పింది. వారు ఎస్సీ, ఎస్టీ చట్టం నుంచి రక్షణ పొందలేరని స్పష్టంచేసింది. చర్చి పాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా.. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ చట్టం కింద పలువురిపై పోలీసులు కేసు నమోదు చేయడాన్ని తప్పుపట్టింది. చట్టాన్ని దుర్వినియోగం చేసి తప్పుడు ఫిర్యాదు ఇచ్చారని ఆక్షేపించింది. పోలీసులు ఛార్జిషీట్ వేయకుండా ఉండాల్సిందని ...(మిగతా 2లో)

## కాంగ్రెస్ అగ్రనేతలకు కోర్టు శ్రీముఖం

### సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

### నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ




**న్యూఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి ...(మిగతా 2లో)

## విఎంఆర్‌డిఎ ఉద్యోగ భవన్‌లో అన్ని విభాగాల్లో చైర్మన్ శ్రీ ఎం.వి.ప్రణవ్ గోపాల్ ఆకస్మిక తనిఖీలు



**విశాఖ, (విశాఖ సమాచారమ్) :** విఎంఆర్‌డిఎ ఉద్యోగ భవన్‌లో అన్ని విభాగాల్లో విఎంఆర్‌డిఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, సంస్థకు వచ్చే ప్రజలకు, ఫిర్యాదిదారులకు జవాబుదారీతనంగా ఉండాలని, సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వారిని ఒకే పనిమీద మాటిమాటికి సంస్థ చుట్టు తిరగకుండా చూడాలన్నారు. వి ఎం ఆర్ డి ఎ కి చెందిన భూముల పరిరక్షణకు ...(మిగతా 2లో)

## పహల్గాం ఘటన.. పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్స్..?

### పాక్ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా భారత్ ప్రణాళికలు రచిస్తోంది



**పహల్గాం :** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య సంబంధాలు భగ్గుమంటున్నాయి. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న దాయాది ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం యోచన చేస్తోంది. ఆమేరకు రెండు ఫైనాన్షియల్ (స్ట్రైక్స్ )కు ప్రణాళికలు రచిస్తోంది. వాటిలో భాగంగా ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ గ్రేలిస్టులోకి పాకిస్థాన్‌ను తీసుకువచ్చేలా ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయి. ఐఎంఎఫ్ నుంచి పాకిస్థాన్‌కు అందే 7 బిలియన్ డాలర్ల సాయంపై ఆందోళనలు వ్యక్తంచేయనుంది. ఇవే జరిగితే ఇప్పటికే ఆర్థికంగా చతికిలపడిన పాక్‌కు శరాఘాతమే

### అసలు ఎఫ్ఏటీఎఫ్ అంటే ఏమిటీ..?

అక్రమ మార్గాల్లో వచ్చే నగదు చీకటి కార్యకలాపాలకు, ఉగ్రవాదానికి ఊతం ఇస్తాయి. చాలా వెనకబడిన దేశాలు, అవినీతి పెరిగిపోయిన దేశాల్లో బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలు వీటికి ఊతమిచ్చేవిధంగా ఉంటాయి. ఇటువంటి పనులను నిరోధించడానికి ఆర్థిక చర్యల కార్యదళాన్ని ఏర్పాటుచేశారు. ఇది ...(మిగతా 2లో)

2nd pages11.qxd 5/2/2025 8:13 PM Page 2



# కాంగ్రెస్ అగ్రనేతలకు కోర్టు శ్రీముఖం

(మొదటి పేజీ తరువాయి)

విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీ-సులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఛార్జిషీట్‌పై న్యాయబద్ధమైన విచారణ జరిగే సమయంలో ఎప్పుడైనా అవతలి పక్షంవారు తమ వాదనలు వినిపించే హక్కు ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. దీనిపై తదుపరి విచారణను మే8కి వాయిదా వేస్తున్నట్లు- పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ (ఊ÷ఎస-।ప।ష ఉస।-షుసశష।).. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ(÷ఎశ ఏశఠ), రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఆస్తులున్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు- ఆ పార్టీ నేతలు శామ్ పిత్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లెయింట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

## విఎంఆర్‌డిఏ ఉద్యోగ భవన్‌లో

### అన్ని విభాగాల్లో ఛైర్మన్ శ్రీ ఎం.వి.ప్రణవ్ గోపాల్

# ఆకస్మిక తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక విభాగం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలని సూచించారు. సంస్థ కి చెందిన సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, వి ఎం ఆర్ డి ఎ కి చెందిన విషయాలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఇంజనీరింగ్, ప్లానింగ్, ఎస్టేట్, పరిపాలన విభాగాల ఉద్యోగులతో మాట్లాడారు. ఈ పర్యటనలో కార్యదర్శి మురళీకృష్ణ, ఎస్టేట్ అధికారి దయానిధి, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్ కార్యనిర్వహక ఇంజినీర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు

# పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్స్..?

(మొదటి పేజీ తరువాయి)

ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగం కాదు. పారిస్ కేంద్రంగా జీ-7 దేశాలు, ఐరోపా కమిషన్ కలిసి 1989లో దీనిని ప్రారంభించాయి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర కార్యకలాపాలకు నిధులు వెళ్లకుండా ఇవి కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టాయి. జీ7 దేశాలు సంపన్నమైనవి కావడంతో ప్రపంచంలోని మిగిలిన దేశాలు ఈ నిబంధనలు అనుసరించాల్సిన పరిస్థితి నెలకొంది. వీటి అమలు, నిర్వహణ లోపాలకు ఆయా దేశాలు బాధ్యత స్వీకరించేలా చేయడం ఆర్థిక చర్యల కార్యదళం (ఎఫ్‌ఏటీఎఫ్) విధి. ఇక, ఎఫ్‌ఏటీఎఫ్ అనుమానాస్పద దేశాల జాబితా (గ్రే లిస్టు)లో ఉండటం ఇస్లామాబాద్‌కు కొత్తేమీ కాదు. నిషేధిత జాబితా (బ్లాక్ లిస్ట్)లో ప్రవేశిస్తే పాకిస్థాన్‌కు విదేశీ పెట్టుబడులు రావడం గగనంగా మారుతుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) సంస్థ నుంచి వచ్చే రుణాలూ కష్టతరం కానున్నాయి. ఆర్థికంగా దివాలా తీసి ఐఎంఎఫ్ రుణం కోసం దేహీ అంటోంది. నిత్యావసరాలతో పాటు అన్ని వస్తువుల ధరలు పెరిగి పాక్ ప్రజలు సతమతమవుతున్నారు. ఆర్థిక అస్థిరతకు తోడు రాజకీయంగా కూడా కల్లోల పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలకు పాకిస్థాన్ నిధులు దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ.. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ప్రకటించిన ఏడు బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీపై భారతదేశం ఆందోళనలను లేవనెత్తుతుందని భావిస్తున్నారు. మూడేళ్ల కాలానికి ప్యాకేజీ కోసం గత ఏడాది జులైలో ఐఎంఎఫ్-పాక్‌ల మధ్య ఒప్పందం ఖరారైంది. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక "ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వాటిలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కూడా ఒకటి.

# ఏపీలో నేటి నుంచి గ్రూపు 1 మెయిన్స్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు జరుగుతాయని,ఉదయం 8:30నుండి 9.45 గంటల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తా రని తెలిపింది. అభ్యర్థులు పరీక్ష కేంద్రం లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూ డదని సూచించింది.

# రాజధాని పునఃనిర్మాణ వేడుక.. నిండిపోయిన గ్యాలరీలు..







**అమరావతి:** రాజధాని అమరావతి ప్రాంతంలో పండుగ శోభ నెలకొంది. రాజధాని పునఃనిర్మాణ వేడుకకు శుక్రవారం ఉదయం నుంచే అమరావతి ప్రాంత రైతులతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఇప్పటికే సభావేదిక వద్ద గ్యాలరీలన్నీ నిండిపోయాయి. తెదేపా, జనసేన, భాజపా నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. మరోవైపు సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# 453 కేజీల భారీ బాంబు గుర్తింపు.. నిర్వీర్యం చేసిన ఆర్మీ

**మహారాష్ట్ర :** 453 కేజీల భారీ బాంబును ఆర్మీ సిబ్బంది నిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మహారాష్ట్రలోని వర్వాండి గ్రామంలోని తన భూమిలో భారీ పేలుడు పదార్థం ఉన్నట్లు రాజేంద్ర ధాగే అనే రైతు మార్చి 28న స్థానిక రెవెన్యూ అధికారి జ్ఞానదేవ్ బెల్హేకర్‌కు సమాచారం ఇచ్చాడు. పొలంలో ఆరడుగుల భూమి లోపల ఏర్పాటుచేసుకున్న పైపులు పగిలిపోవడంతో వాటిని మరమ్మతు చేయడానికి భూమిని తవ్వగా.. బాంబు పిన్ కనిపించిందని అతడు పేర్కొన్నాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

# క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.

# చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు

(మొదటి పేజీ తరువాయి)

పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ' ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచిపోయాయి. మళ్లీ ప్రధాని మోదీ గారే పున:ప్రారంభం చేస్తున్నారంటే.. దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని అన్నారు. ఉగ్రవాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ' ముందుగా మీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ మీటింగ్ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం.. ' నా దేశ ప్రజలు ఉగ్రవాదుల దాడిలో చనిపోయారు' అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా మీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటాం' స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వం గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' రైట్ -టైం .. రైట్ లీడర్ ఫర్ ది నేషన్.. దట్ ఈజ్.. నరేంద్ర మోదీజీ. చాలా దృఢమైన నాయకుడు.. బ్యాలెన్స్ కలిగిన నాయకుడు. ప్రపంచం నలుమూలలా ఉన్న ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. నరేంద్ర మోదీ తన 11 ఏళ్ల పాలనలో ప్రపంచ ఎకానమిలో దేశాన్ని 10 స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జపాన్‌ను వెనక్కు నెట్టి 4వ స్థానంలోకి రాబోతోందని అన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం అంటూ ప్రజలను ఉత్తేజితులను చేయగా మోడీ కూడా వంత కలిపారు. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు. ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం అని ప్రశంసించారు. గత ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటు- చూసినా అగాథమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు- సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హామీ ఇస్తున్నా అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపిని అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు. మీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది మీ అందరి విజయం. బాధలు, అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారు లందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. పది నెలల్లో సవాళ్లను అధిగమించి కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకొనేలా నిర్మిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

# క్రైస్తవంలోకి మారిన రోజే.. ఎస్సీ హెూదా కోల్పోతారు

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయపడింది. కేసును కొట్టేసింది. న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ మేరకు ఇటీవల తీర్పు ఇచ్చారు. తనను కులం పేరుతో దూషించి, దాడి చేసి గాయపరిచారని ఉమ్మడి గుంటూరు జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ 2021లో చందోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఎ.రామిరెడ్డి మరో ఐదుగురిపై ఎస్సీ, ఎస్టీ చట్టంతోపాటు ఐపీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ గుంటూరు ఎస్సీ, ఎస్టీ కోర్టులో పెండింగ్‌లో ఉంది. కేసును కొట్టేయాలంటూ నిందితులు 2022లో హైకోర్టులో పిటిషన్ వేశారు. ఫిర్యాదులోనే పేర్కొన్నారు.. తాజాగా జరిగిన విచారణలో పిటిషనర్ల తరఫు న్యాయవాది జేవీ ఫణిదత్ వాదనలు వినిపించారు. 'ఫిర్యాదుదారు పదేళ్లుగా పాస్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఫిర్యాదులోనే పేర్కొన్నారు. క్రైస్తవంలోకి మారిన వ్యక్తికి ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదు. రాజ్యాంగం (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్-1950 ప్రకారం హిందూమతాన్ని కాకుండా ఇతర మతాలను స్వీకరించినవారు ఎస్సీ హెూదాను కోల్పోతారు. కులవ్యవస్థను క్రైస్తవం గుర్తించదని, ఆ మతాన్ని స్వీకరించిన వారికి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ ఉండదని సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చింది. వీటిని పరిగణనలోకి తీసుకుని కేసును కొట్టేయండి' అని కోరారు. పాస్టర్ ఆనంద్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఫిర్యాదిదారుడు ఎస్సీ అని తహసీల్దార్ ధ్రువపత్రం ఇచ్చారని గుర్తుచేశారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి.. 'ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఫిర్యాదుదారుడు రక్షణ పొందలేరు. నిందితులపై ఐపీసీ కింద నమోదు చేసిన సెక్షన్లు చెల్లుబాటు కావు' అని తీర్పులో పేర్కొన్నారు.

# భారతదేశానికి తలమానికం అమరావతి

(మొదటి పేజీ తరువాయి)

ప్రార్థించారు. అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని పవన్ చెప్పారు. అమరావతి పనులు పు:న ప్రారంభమవుతున్న శుభసందర్భంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు పవన్ ధన్యవాదాలు తెలియచేశారు. గత ఐదేళ్లలో పడిన గాయాలు మనందరికీ గుర్తున్నాయి. ఎన్నో అవమానాలు, గాయాలు అమరావతి రైతులు అనుభవించారని పవన్ అన్నారు. "గత ఐదేళ్లు అమరావతి రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. లాఠీ దెబ్బలు కూడా తిన్నారు. అమరావతి రైతులు మరిచిపోలేని పోరాటం చేశారు. అమరావతే ఏపీ రాజధానిగా ఉంటుందని ఆనాడు మాట ఇచ్చాం. ఇచ్చిన మాటకు కట్టుబడి మళ్లీ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీతో రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభం చేసుకుంటున్నాం. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచిపెట్టేసింది. అయితే, ధర్మయుద్ధంలో అమరావతి రైతులు విజయం సాధించారు" అని పవన్ అన్నారు. అమరావతి రైతుల త్యాగాలు మరిచిపోలేనివని చెప్పిన పవన్.. ఉద్యమంలో అమరావతి మహిళా రైతుల పాత్ర కీలకమన్నారు. అమరావతి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని చెప్పిన పవన్... రాజధాని రైతుల త్యాగాన్ని గత ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఆవిర్భవిస్తుందని పవన్ ఆకాంక్షించారు. రాజధాని రైతులు భూములు మాత్రమే ఇవ్వలేదు.. రాష్ట్రానికి ఒక భవిష్యత్ ఇచ్చారని పవన్ కల్యాణ్ కొనియాడారు. రాళ్లు, రప్పల్లో మహానగరాన్ని చూసిన వ్యక్తి చంద్రబాబు అని పవన్ చెప్పారు. సైబరాబాద్‌ను చంద్రబాబు ఎలా సృష్టించారో.. అమరావతిని కూడా అలాగే అభివృద్ధి చేస్తారని పవన్ ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఉగ్రదాడి అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కూడా.. ప్రధాని మోదీ మన కోసం అమరావతికి వచ్చారని పవన్ గుర్తు చేశారు. ఏపీపై మోదీ నిబద్ధతకు ఇదే నిదర్శనమని పవన్ స్పష్టం చేశారు.

# అమరావతి పున: ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జులు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడి విజయలక్ష్మిని కలిసిన తోట రామకృష్ణ



**రాజమండ్రి, (విశాఖ సమాచారమ్):–** అమలాపురం పార్లమెంట్ పరిశీలకులుగా శ్రీ మతి జక్కంపూడి విజయలక్ష్మి నియమితులైన సందర్భంగా రాజమండ్రి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేసిన వైఎస్ఆర్సీపీ పార్టీ తూర్పు గోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ. వారి వెంట జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు గంగ్రోతు సురేంద్ర, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జుట్టా ఏడుకొండలు,జిల్లా యాక్టివ్ సెక్రెటరీ ఒంబోలు పోసిబాబు, చాగల్లు మండలం అధ్యక్షులు మట్టా వెంకటరావు, చాగల్లు మాజీ మండల అధ్యక్షులు మల్లేశ్వరరావు, జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షులు నాగళ్ళపాటి శ్రీనివాస్,జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామ ప్రకాశం, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు,గోపాలపురం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకులపాటి శ్రీనివాస్, కొవ్వూరు 21వ వార్డు ప్రత్తిపాటి రామారావులున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ,జిల్లా పార్టీ అధ్యక్షుడు చెల్లిబోయిన వేణు గోపాల్ కృష్ణ, పార్లమెంట్ ఇంచార్జి డా గూడూరి శ్రీనివాస్ ,కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకటరావులకు తోట రామకృష్ణ కృతజ్ఞతలు తెలియచేశారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-East-WAT-13-2025, తేదీ. 24.04.2025

**పని పేరు:** అధికారిక రవాణాకు సంబంధించి డివిజనల్ రైల్వే మేనేజర్, వాల్తేరు వారి వాడకం కొరకు 01 (ఒకటి) ఏ.సి.సెడాన్ రోడ్డ్ వాహనం అనగా హోండా సిటీ, హ్యుందాయ్ వెర్నా, స్కోడా ర్యాపిడ్ లేదా అటు వంటిది 36 నెలలు కాలంనకు అద్దెకు సరఫరా చేయుట.

**సుమారు పని విలువ:** ₹ 18,78,161.40, **బయానా:** ₹ 37,600/-, **పని పూర్తి చేయు కాలం:** 36 (ముప్పై ఆరు) నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 16.05.2025న 1530 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి.

**సూచన:** విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

PR-86/Q/25-26

**NAME CHANGE NOTICE**

My name is **MAJJI DEVI ( Husband's Name: NORI RAJESH).** My Age is 43 years. I am residing at Flat No.108, Siddardhanagar, beside Siva Sakti Public school, Vadlapudi, Gajuwaka Mandal, Visakhapatnam -530046. My Aadhar Numbrr is 4510 6367 1550.

I hereby declare that before my marriage, I was the daughter of **Sri MAJJI RAJUBABU.** And before my marriage, I was **MAJJI DEVI.** Now, I hereby declare that I am one and the same as **MAJJI DEVI and NORI DEVI.** And all my documents and certificates with both the sir names belongs to me only.

**Sd/- Majji Devi.**

# విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీసెస్ అండ్ కల్చరల్,అధ్యక్షులు బల్లానాగభూషణము ఆధ్వర్యములో స్థానిక వీధిలో ఉన్నసంస్థ కార్యాలయం పట్టణ పరిధిలోని ప్రభుత్వ జి.వి.ఎమ్.సి..హైస్కూల్ , జూనియర్ కాలేజీ లలో చదివిన ఇంటర్ మరియు పదవతరగతి విద్యార్థినిలు అత్యున్నత స్థాయిలో మార్కులు సాధించిన వారికి జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యుల వారి జయంతిని పురస్కరించుకొని ముఖ్య అతిధి పట్టణ ఉమెన్ ప్రొటెక్షన్ మహిళా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై పి.రాములమ్మ చేతులమీదుగా వారికి ప్రతిభాప్రశంసాపత్రాలు, సిద్దార్థ మెరిట్ మెడల్స్ లతో ఉత్తమ ప్రతిభా పురస్కారములను అందజేసారు.ఈ సందర్భముగా మహిళా ఎస్సై ముఖ్య అతిధిపి.రాములమ్మ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదువుకున్న విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఇలాగే మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు.

సంస్థ అధ్యక్షులు బల్లానాగభూషణము మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆధ్వర్యములో గత 12 సంవత్సరాలుగా ఈ ఉత్తమ ప్రతిభా పురస్కారాలు విద్యార్థులకు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు పట్నాల కృష్ణమోహన్, సహాయకార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కొత్తుర్తి రామారావు, బొడ్డు సోమ రాజు నందేల అప్పారావు, ఉ డా నాగేశ్వరరావు,గౌరవ సభ్యులు ఉజ్జి సత్యనారాయణ, పాల్గొన్నారు.

# గొలగాని రవిశ్వరరావు ఉద్యోగ విరమణ వేడుక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** యాదవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గొలగాని రవిశ్వరరావు కి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆర్కే బీచ్ సమీపంలో ఉన్నటువంటి గోకుల పార్కు వద్ద ఈరోజు అనగా 2/5/25 శుక్రవారం ఉదయం 9:30 గంటలకు ఘనంగా ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మాజీ ఉడా చైర్మన్ రహమాన్ గారు గొలగని రవిశ్వరరావునీ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ రవి ఈశ్వరరావు ఒక కార్యదీక్ష పరుడు ఆయన అనుకుంటే ఏ పనైనా చేయగలడు అందుకనే నన్ను శాసనసభ్యులుగా చేసింది కూడా ఆయన ఒక భాగం అని కొనియాడారు.

అలాగే సౌత్ నియోజవర్గం బిజెపి ఇన్చార్జ్ అత్తిలి శంకర్రావు మాట్లాడుతూ కలిసి మా గురువుగారు అయినటువంటి రెహమాన్ సహాయంతో అనేక సంక్షేమ పథకాలను అనేకమందికి మేము చేతులు మీదగా అందజేశం. అలాగే ఈరోజు ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఈ ఫంక్షన్కు వచ్చినందుకు నేను చాలా అదృష్టంగా భావిస్తున్నాను ఈ కార్యక్రమా నిర్వహణ యాదవ ఐక్య వేదిక ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు అలసి అప్పల నారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గొలగని రామారావు, పల్లా బాచి, గొలగని ప్రసాద్, ఊరుకుటి మురళి, మువ్వల ప్రేమ్ కుమార్, జిల్లా కార్యదర్శి,పి ఆదిమూర్తి, ఒమ్మి కనకరాజు, మాజీ కార్పొరేటర్ వెంకటలక్ష్మి,నక్క సావిత్రి,నక్క పద్మ ,బీచ్ వర్తక సంగ నాయకులు రమణ,తిరుమలరావు, అనుపమ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినులను అభినందించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అభినందనలు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశంలో జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కెజిబివి విద్యాలయాలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో పదవతరగతిఫలితాలలో రెండవ స్థానం, ఇంటర్మీడియెట్ ఫలితాలలో మొదటిస్థానం సాధించడం అభినందనీయమని, వచ్చే సంవత్సరం కూడా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.ఎస్.ఎస్.ఎ. అదనపు ప్రోజెక్టు కోఆర్డినేటరు ఆర్. జయప్రకాష్ జిల్లా ఫలితాలను వివరిస్తూ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు సంబంధించి పదవతరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం సాధించడం జరిగిందని, జిల్లాలో గల 20 పాఠశాలలకు గాను 8పాఠశాలలో నూరుశాతం ఉత్తీర్ణత, ఇంటర్మీడియెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించడం జరిగిందని, 20 కళాశాలలకుగాను 5పాఠశాలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 550 పైగా మార్కులు సాధించిన 40 మంది పదవతరగతి విద్యార్థినులను, 950 పైగా మార్కులు సాదించిన ఇంటర్మీడియెట్ విద్యార్థినులను వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను సన్మానకార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఏలూరు జిల్లా అగిరిపల్లిలో గల హిల్ పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఒలింపిక్ ఆటల పోటీలలో ఉత్తమ ఫలితాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రాష్ట్ర మన్యం బంద్



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):–** ఆదివాసి గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన రాష్ట్ర మన్యం బంద్ విజయవంతంగా కొనసాగుతుంది.

ఈ బంద్ కు వివిధ ప్రజా గిరిజన సంఘాల నాయకులతో కలసి బంద్ విజయవంతంగా కొనసాగుతుంది.ఈ బంద్ లో స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మత్స్యలింగం, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, గిరిజన సంఘం నాయకుడు బాల్ దేవ్ మాట్లాడుతూ గిరిజన స్పెషల్ డిఎస్సీకి ఆర్డినెన్స్ తీసుకురావాలనీ, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని, 100% గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని, ఏజెన్సీలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియమక చట్టం చెయ్యాలని, ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు మెగా డీఎస్సీ నుండి మినహాయించాలని, ఏజెన్సీ ప్రాంతంలో మొత్తం 766 టీచర్ పోస్టులు ఆదివాసులకే దక్కేవి కేవలం 42 మాత్రమేనా, గిరిజనేతరులకు దక్కేది 724 ఉద్యోగాల అని అన్నారు. ఏదైతే ఎన్నికల సందర్భంలో సీఎం చంద్రబాబు నాయుడు అరుకు బహిరంగ సభలో జీవో నెంబర్ 3 ని పునరుద్దిస్తామని, అవసరమైతే కోర్టులో ఫైట్ చేస్తామని, లేదా ప్రత్యేకమైన జీవో తీసుకువచ్చి ఇక్కడ ఉండే గిరిజనులకు 100% ఉద్యోగ కల్పన చేస్తామని హామీ ఇచ్చారో ఆ మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.

## భారత్ స్కౌంట్స్ అండ్ గైడ్స్ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** తమిళనాడు రాష్ట్రం తిరుచ్చిలో జరిగిన జాతీయ స్థాయి భారత్ స్కౌంట్స్ అండ్ గైడ్స్ శిబిరం లో పాల్గొన్న విద్యార్థులను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భారత్ స్కౌంట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ కె. రత్నకుమారి, బేసిక్ గైడ్ కెప్టెన్ పి. ఈశ్వరి దేవి పాల్గొన్నారు.

## విధులకు డుమ్మా కొడుతూ జీడిపిక్కలు ఏరుకుంటున్న వీఆర్వో



**రావికమతం, (విశాఖ సమాచారమ్):–** ఉద్యోగ విధులు నిర్వహించాల్సిన వీఆర్వో జీడి తోటల్లో ప్రత్యక్షం కావడం పట్ల కవగుంట సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కవగుంట ఇన్చార్జి విఆర్వో ప్రసాదు గత 25 రోజులుగా విధులకు డుమ్మా కొడుతూ మాడుగుల మండలం జాలంపల్లి పంచాయతీ శివారు పిట్టగేడ్డ సమీపంలో గల జీడి మామిడి తోటలో పిక్కలు ఏరేందుకుగాను వెళ్లడంతో గ్రామానికి సంబంధించిన రెవెన్యూ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా మారాయని సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటలు దాటేవరకు ఉద్యోగ విధులకు చేరుకకోని ఉద్యోగి ప్రతిరోజు ఉదయం 6 గంటలకే జీడి మామిడి తోటలోకి వెళ్లిపోయి తిరిగి 9 గంటలకు స్వగ్రామమైన చిన పాచుల చేరుకునే పరిస్థితి నెలకొంది. ఒక ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి విధులను ప్రక్కన పెట్టి జీడి మామిడి తోటలో పిక్కలు ఏరుకొనేందుకు వెళ్లడం పట్ల గ్రామస్తులు , పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల నెల రోజుల క్రితం వరకు కవగుంట క్లస్టర్ కు పర్మినెంట్ విఆర్ఓ గా కమల విధులు నిర్వహించేవారు. అయితే నెల రోజుల క్రితం ఆమెను కవగుంట విధులనుంచి తప్పించి గర్నికం పర్మనెంట్ వీఆర్వో ప్రసాద్ను కవగుంటకు ఇన్చార్జిగా నియమించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు. ఇప్పటికైనా విధులకు దుమ్మా కొట్టిన విఆర్ఓ ప్రసాద్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని, అలాగే ఇన్చార్జి విధులను ఉంచి తొలగించి పర్మనెంట్ వీఆర్వోకు బాధ్యతలు అప్పగించాలని సర్పంచ్ డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లేందుకుగాను వెనుకాడ బోనని ఆమె హెచ్చరించారు.


## హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజి డిప్లొమ కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజి డిప్లొమ కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత, వస్త్ర పరిశ్రమల శాఖ అధికారి తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తిరుపతి జిల్లా వెంకటగిరిలో గల శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజి నందు 53 సీట్లకు, తమిళనాడులోని సేలం నందు 12 సీట్లకు, కర్నాటకలోని గడగ్ నందు 4 సీట్లకు 3 సంవత్సరముల హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజి డిప్లొమ కోర్సులో ప్రవేశం కొరకు 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై, జూలై నెల 1వ తేది నాటికి బి.సి. మరియు జనరల్ కేటగిరిలకు 15 నుండి 23 సంవత్సరములు మధ్య వయసు కలిగి, .షె.కు/షె.తె. వారికి 25 సంవత్సరముల వరకు ఉన్న వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవని తెలిపారు.

లేటరల్ ఎంట్రీ మూడు సంవత్సరాల డి.హెచ్.టి.టి కోర్సు నందు, ఇంటర్మీడియట్ ఎం పి సి, ఇంటర్మీడియట్ ఒకేషనల్ (టెక్స్టైల్స్), ఐ టి ఐ (2 సంవత్సరములు) కోర్సులందు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా రెండవ సంవత్సరము నందు ప్రవేశము కల్పించబడునని తెలియజేశారు. ఇతర వివరములు మరియు దరఖాస్తు పొందుట కొరకు www.jihtvgr.com వెబ్సైట్ను చూడవలనని తెలిపారు.అప్పరెల్, గార్మెంట్ మేకింగ్ టెక్నాలజి నందు తేది.21-4-25 నుండి తేది. 1-6-25 వరకు ఉచిత శిక్షణ కూడా ఇవ్వబడునని తెలియజేశారు. శిక్షణ కోసం 08625-295003,9399936872, 9866169908, 9010243054 ఈ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 23 వినతులు

## జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 23 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 23 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 05, 3వ జోన్ కు 09, 4వ జోన్ కు 01, 5వ జోన్ కు 03, 6వ జోన్ కు 04, 8వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

# గంజాయి స్మగ్లర్ల ఎత్తుగడలు చిత్తు

## 50 కేజీల గంజాయి స్వాధీనం...ముగ్గురు అరెస్ట్ - వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి శ్రీనివాసరావు

**నర్సీపట్నంటౌన్, (విశాఖ సమాచారమ్):–** కొత్త పుంతలు తొక్కుతున్న గంజాయి స్మగ్లర్ల ఎత్తుగడలను పోలీసులు చిత్తు చేశారు. ఎవరికి అనుమానం రాకుండా కారు డోర్ లలో భద్రపరిచిన 50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం పాకలపాడు గ్రామం వద్ద శుక్రవారం నర్సీపట్నం డి. ఎస్. పి. శ్రీనివాసరావుకు గంజాయి రవాణా గురించి వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు నర్సీపట్నం రూరల్ సి. ఐ. రేవతమ్మ ఆధ్వర్యంలో, గొలుగొండ ఎస్సై రామారావు, నర్సీపట్నం రూరల్ ఎస్ . ఐ. రాజారావు మరియు నర్సీపట్నం రూరల్ సర్కిల్ సిబ్బంది తో మాటు వేసి పాకలపాడు శివారు లో ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 50 కేజీల గంజాయి, ఒక కారు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొన్నారు. ఈ ఘటనలో అల్లూరి జిల్లా దారకొండ పంచాయతీ దబ్బకోట గ్రామానికి చెందినకర్రి అప్పన్న (27), కర్రి రాజు (36), కర్రి దార (21) లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వీరందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిని ఆయన తెలిపారు. ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడని ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ. 2 లక్షల 50వేలు ఉంటుందన్నారు. ముద్దాయిల వద్ద నుండి మారుతి ఎర్టిగా కారు, ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నామన్నారు.ఒరిస్సా రాష్ట్రం జాన్ బాయ్ గ్రామం వద్ద 50 కె. జి. ల గంజాయి కేజీ రూ. 5వేల చొప్పున కొనుగోలు చేసి పరారైన ముద్దాయికి అప్పగించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు.. కారులో గంజాయిని తుని పంపిస్తుండగా శుక్రవారం గొలుగొండ మండలం పాకలపాడు గ్రామం శివారులో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, గొలుగొండ ఎస్సై



రామారావు, నర్సీపట్నం రూరల్ ఎస్సై పి రాజారావు, సిబ్బంది మాటువేసి పట్టుకున్నారని డీఎస్పీ తెలిపారు. ఈ దాడిలో చాకచక్యం ప్రదర్శించిన నర్సీపట్నం రూరల్ సర్కిల్ సిబ్బంది కానిస్టేబుల్ చిన్న రావు, ఎం బాబ్జీ , త్రిమూర్తులు , వి. సాయి సురేష్ లను అనకాపల్లి ఎస్పీ , నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించి వారికి నగదు పురస్కారం అందజేసినారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గంజాయి పండించడము, కలిగి ఉండడము, రవాణా చేయడము, అమ్మడము , కొనడము మరియు గంజాయి త్రాగడం చట్ట రీత్యా నేరం. వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. గంజాయి ముద్దాయిలపై పీడీ యాక్ట్ నమోదు చేసి వారి ఆస్తులను కూడా జప్తు చేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

2nd pages11.qxd 5/2/2025 8:13 PM Page 4



విశాఖ సమాచారమ్

శనివారం 3-5-2025

# మసక బారుతున్న గవర్నర్ వ్యవస్థ

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేతలు వర్సెస్ రాజ్యాంగాధినేతల మధ్య తలెత్తుతున్న ఘర్షణ వాతావరణం చర్చనీయాంశమవుతున్నది. కేంద్ర, రాష్ట్రాల్లో విభిన్న ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఘర్షణ అనివార్యమవుతున్నది. అధికారాల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి రేగుతున్నది. కేరళ, తమిళనాడు ఇలా ఒక్కో రాష్ట్రంలో గవర్నర్ వ్యవస్థ వివాదమవుతున్నది. రాష్ట్రాలలో గవర్నర్లు, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీతో సహా కేంద్ర భూభాగాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. గవర్నర్ నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు, అయితే నిజమైన అధికారం రాష్ట్రాలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి మంత్రమండలికి, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్ వద్ద ఉంటుంది. ఢిల్లీ, పుదుచ్చేరి మినహా గవర్నర్ ఒక ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రుల మండలి సలహా ఆధారంగా పరిశీలన కొనసాగిస్తారు.

ఆర్టికల్-153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఓ గవర్నర్ ఉంటారు. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను రాష్ట్రపతి నియమిస్తారు. ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కు కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. పరోక్షంగా మంత్రి పండలి ద్వారా పరిపాలన చేయవచ్చునేది దీనర్థం.

గవర్నర్ వ్యవస్థ బ్రిటీష్ పాలన నుంచే ఉన్నది. బ్రిటీష్ చట్టాలకు అనుగుణంగా నాడు ఏర్పడిన ఈ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గవర్నర్ వ్యవస్థ వారధిలా ఉండాలనే ఉద్దేశమే దానికి కారణం. కానీ, ఈ గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకొని కేంద్రం రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఓ బిల్లును ఆమోదించినప్పుడు స్పష్టత కోరే అధికారం గవర్నర్‌కు ఉన్నది. అయినా అమలుచేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. దేశంలోని గవర్నర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వివాదాలు కొత్తేమీ కాదు. గతంలో ఇలాంటి వివాదాలు తారస్థాయికి వెళ్లాయి. ఉదాహరణకు ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వర్సెస్ అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య వివాదం. అసలు గవర్నర్ పదవి అనేది ఫెడరల్ వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించాల్సిన బాధ్యతాయుతమైన స్థానం. ఇక్కడ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న గవర్నర్లు ప్రభుత్వ విధానాలను అడ్డుకుంటున్నారనే ఆరోపణలు అంతకంతకూ అధికమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ఒక చరిత్రాత్మకమైనదిగా మిగిలింది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి వ్యవహారంపై ఇచ్చిన తీర్పులో, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ తిరస్కరించినా, మళ్లీ అవే బిల్లులు తిరిగి రెండోసారి ఆమోదించి పంపినప్పుడు వాటిని రాష్ట్రపతికి పంపకుండా తన వద్దే ఉంచుకోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా ఉన్నదని, గవర్నర్ తన పదవి ద్వారా శాసనాధికారాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని హెచ్చరించింది.

బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయకూడదని, మూడు నెలల్లోనే నిర్ణయం తీసుకోవాలని సూచించింది. వైస్ చాన్సలర్లు, ఇతర విద్యావ్యవస్థ సంబంధిత నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై జాప్యం చేయకూడదని ఈ తీర్పులో చెప్పింది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో స్పష్టత రావడంతో పాటు, ఫెడరల్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేవిధంగా ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా గవర్నర్ల వ్యవహారశైలి మారకపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉన్నది.

కేంద్రంలో ప్రభుత్వం మారిన ప్రతీసారి రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారంగా గవర్నర్లను మార్చే చర్యల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ వ్యవస్థ ఇబ్బందికరంగా మారింది. అందులో భాగంగానే మోదీ ప్రభుత్వం గవర్నర్లను అడ్డుపెట్టుకొని రాష్ట్రాల హక్కుల మీద, రాజ్యాంగంలోని ఫెడరల్ సూత్రాల మీద తీవ్ర దాడి చేయడం 2014 నుంచి జరుగుతున్నది. మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, తమిళనాడు, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, కర్ణాటక, కేరళలో ఈ దాడులను చూశాం. రాజ్యాంగం ఇచ్చిన కొన్ని విచక్షణాధికారాలను ఉపయోగించుకొని గవర్నర్లు సమాంతర అధికార కేంద్రాలుగా మారడానికి ప్రయత్నిస్తున్నారు. కాబట్టి, గవర్నర్ పదవి వివాదాస్పదం కాకుండా కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నది. 1. రాజకీయ రంగంతో సంబంధం లేని, పాలనలో నిష్ణాతుడిని గవర్నర్‌గా నియమించాలి. 2. గవర్నర్ నియామకానికి ముందు రాష్ట్రపతి సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ సలహాలను తీసుకోవాలి. 3. ప్రస్తుత రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండని వ్యక్తిని నియమించాలని సూచించిన సర్కారియా, పూంఛీ కమిషన్ సిఫారసులను పాటించాలి. 4. గవర్నర్‌ను తొలగించడానికి మహాభియోగ తీర్మానం పద్ధతిని తీసుకురావాలి. 5. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలలో చొరబడి పెత్తనం చేయకుండా గవర్నర్‌ను సంతకాలకే పరిమితం చేయాలి.

రాష్ట్రాల్లో వర్సిటీల చాన్సలర్లుగా గవర్నర్లు ఉంటున్నారు. ఈ అధికారం వారికి రాజ్యాంగం కల్పించింది కాదు. రాష్ట్ర శాసనసభలు, చట్టాలు కల్పించాయి. ఈ అధికారాన్ని కూడా గవర్నర్లు దుర్వినియోగం చేస్తూ బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయ దాడికి ఉపయోగించుకుంటున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ నిర్ణయాలను కేంద్రం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ నిరాకరించడం ప్రజాస్వామ్యం మీద దాడిగానే పరిగణించాలి.

రాజ్యాంగంలోని అన్ని మౌలిక అంశాల మీద అంటే లౌకికత్వం, ప్రజాస్వామ్యం ముఖ్యంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఏ మాత్రం ప్రాధాన్యం లేకుండా ఆరో వేలుగా ఉండి, అసలు ప్రజాస్వామ్యాన్నే పెను ప్రమాదంలోకి నెడుతున్న ఈ గవర్నర్ వ్యవస్థ మన దేశానికి అవసరమా? అనే కోణంలో ఆలోచించాలి.

## పంచాంగం

శనివారం 3-5-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత రుతువు
వైశాఖ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. షష్టి ఉ. 7.52 |
| నక్షత్రం | : పునర్వసు ప. 12.34 |
| వర్జ్యం | : రా. 8.41 ల 10.18 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# మైదాతో అనర్థాలెన్నెన్నో !



రిఫైన్డ్ గోధుమ పిండి. దీన్నే మైదా అని, ఆల్ పర్పోస్ ఫ్లోర్ అని కూడా పిలుస్తారు. బయట మనం తినే అనేక ఆహారాల్లో మైదానే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. గోధుమ పిండిలోని ఫైబర్‌ను పూర్తిగా తొలగించి రీఫైన్ చేసి ఈ మైదా పిండిని తయారు చేస్తారు. అందువల్ల మైదా పిండిలో కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అయితే కేవలం కార్బొహైడ్రేట్లు ఉండడం మినహా మన ఆరోగ్యానికి మైదా ఏ రకంగానూ మేలు చేయదని, దీంతో కలిగే నష్టమే అధికంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మైదాను అధికంగా తీసుకోవడం వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయని వారు అంటున్నారు. తరచూ మనం మైదాతో చేసిన అనేక ఆహారాలను తింటుంటాం. ఇవి మనకు హాని కలిగిస్తాయని వారు చెబుతున్నారు.

**షుగర్ పెరిగే ప్రమాదం..**

రీఫైన్డ్ చేయబడిన గోధుమ పిండిలో పోషకాలు అసలు ఉండవు. ముఖ్యంగా ఫైబర్ అసలే ఉండదు. బి విటమిన్లు అయిన థయామిన్, నియాసిన్, ఫోలేట్, ఐరన్, మెగ్నిషియం, జింక్, యాంటీ ఆక్సిడెంట్లు కూడా కోల్పోవాల్సి వస్తుంది. రీఫైన్ చేయబడని గోధుమ పిండిలో ఇవన్నీ ఉంటాయి. కనుక మైదాకు బదులుగా గోధుమ పిండిని వాడితే మేలు జరుగుతుంది. రీఫైన్ చేయబడిన పిండిలో గ్లైసీమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. అంటే ఈ పిండిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరుగుతాయని అర్థం. ఇది ఏమాత్రం మంచిది కాదు. దీంతో దీర్ఘకాలంలో షుగర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇప్పటికే షుగర్ ఉన్నవారు మైదాను తింటే షుగర్ మరింత పెరిగి ప్రాణాపాయం సంభవించే పరిస్థితులు ఏర్పడుతాయి. కనుక మైదా మనకు పూర్తిగా హానికరం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**బరువు పెరుగుతారు..**

పిండి పదార్థాలను అధికంగా తీసుకుంటే శరీరంలో ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. దీంతో శరీరం ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను కణాలు సరిగ్గా గ్రహించలేవు. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి. దీర్ఘకాలంలో ఇది డయాబెటిస్‌కు దారి తీస్తుంది. ముఖ్యంగా బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాగే మైదాను తింటే ఆకలి అంత త్వరగా తీరదు. దీంతో ఆహారం మరింతగా తింటారు. దీని వల్ల శరీరం శక్తిని కోల్పోయినట్లు అవుతుంది. నీరసంగా మారుతారు. అలసటగా అనిపిస్తుంది. అలాగే మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయి. ఇన్ని అనర్థాలు సంభవిస్తాయి కనుక మైదాకు వీలైనంత దూరంగా ఉంటేనే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

**మైదాకు బదులుగా వీటిని తినాలి..**

అయితే మైదాతో తయారు చేసిన అనేక ఆహారాలు మనకు బయట కనిపిస్తుంటాయి. దీంతో సహజంగానే నోట్లో నీళ్లూరతాయి. అలాంటప్పుడు ఆయా ఆహారాలను తినకుండా ఉండలేకపోతుంటారు. అలాంటి వారు తమ మనస్సును డైవర్ట్ చేసుకునే ప్రయత్నం చేయాలి. ఆయా ఆహారాలకు బదులుగా పండ్లు, నట్స్, విత్తనాలను తినాలి. ఇవి ఆకలిని తగ్గించడమే కాదు, పోషకాలను కూడా అందిస్తాయి. శరీర బరువు తగ్గేందుకు, షుగర్ లెవల్స్ అదుపులో ఉండేందుకు సహాయం చేస్తాయి. రోగాలను తగ్గించడంలో దోహద పడతాయి. కనుక మీకు ఇకపై ఆకలి అయినప్పుడల్లా మైదాతో చేసిన ఆహారాలు కూడా సహజసిద్ధమైన ఆహారాలను తినండి. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# హాస్టిల్ కల్చర్ డౌన్ డౌన్

కార్మికులందరికి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచ కార్మిక వర్గాలు తమ హక్కుల సాధనకై అలుపెరుగక చేసిన పోరాట ప్రతిఫలమే మే డే. కార్మిక ఉద్యమాల పోరాటాలను మరియు విజయాలను స్మరించుకోవడానికి మనం మే డే జరుపుకొంటున్నాము. మే డే 1886లో అమెరికాలోని చికాగోలో జరిగిన హేమార్కెట్ సంఘటన నుంచి ప్రారంభమైంది, అక్కడ 8 గంటల పని సమయాన్నీ కోరుతూ కార్మికులు సమ్మె చేశారు, తీవ్ర నిర్బంధానికి గురయ్యారు కానీ చివరకు విజయం సాధించారు. ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కులు, ఐక్యత మరియు సామాజిక న్యాయానికి ప్రతీకగా మేడేకు గుర్తింపు. న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పని పరిస్థితులు, కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకొనే హక్కు వంటి కార్మిక సంక్షేమ అంశాలపై దృష్టి కోణాన్ని కేంద్రీకరించింది మేడే స్ఫూర్తి. కానీ యాజమాన్య క్షేమాన్ని కోరే రాజకీయ కార్యాచరణ బీజేపీ హయాములో చిగురించింది. పేదప్రజల శ్రమ శక్తికి తక్కువ విలువ కట్టే ప్రయత్నాలు ముమ్మరంగా జరిగాయి.

కార్మిక సంక్షేమానికి భిన్నంగా భారతదేశంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతృత్వంలోని ప్రభుత్వం 'ఆర్థిక సంస్కరణలు మరియు వ్యాపారం సులభతరం' అనే ఓ టైటిల్ పెట్టి కార్మిక హక్కులను హరించడానికి మరియు పని గంటలను పెంచడానికి దారులు తెరచింది. ఇందులో భాగంగా బీజేపీ ప్రభుత్వం 29 కేంద్ర కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్‌లుగా పునప్రతిపాదించించి ఇందులో నాలుగు ఉన్నాయి : వేతనాల కోడ్, పరిశ్రమ సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, ఉద్యోగ భద్రత, ఆరోగ్యం మరియు పనితీరు నిబంధనలు కోడ్. కార్మిక సంఘాలు మరియు కార్మిక హక్కుల కార్యకర్తల పరిశీలన ప్రకారం ఈ కోడ్‌లు కార్మికుల సత్వ శక్తిని తగ్గిస్తున్నాయి, కార్మిక సంఘాల ఏర్పాటును కష్టతరం చేస్తున్నాయి అంతేకాక యజమాని క్షేమానికి కార్మిక రక్షణ కంటే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి.

పరిశ్రమ సంబంధాల కోడ్ ప్రకారం, 300 వరకు కార్మికులు ఉన్న సంస్థలు ప్రభుత్వం అనుమతి లేకుండానే ఉద్యోగుల తొలగింపులు చేయవచ్చు (మునుపు ఈ పరిమితం 100). ఇది కార్మికులకు ఆందోళన కలిగిస్తున్న అంశం. ఈ హైర్-అండ్-ఫైర్ పాలసీ ప్రతిపాదన కార్మిక వర్గాలకు తీరని అన్యాయాన్ని చేయడమే. కొత్త కోడ్‌లు రోజుకు 12 గంటల పని గంటలను అనుమతిస్తున్నాయి, అయితే వారానికి 48 గంటలు మించరాదు నియమం ఉంది. రోజువారి కార్మికులకు వారానికి నాలుగు రోజులు మాత్రమే పని కల్పించి, ఆ నాలుగు రోజులు రోజుకు 12 గంటల చొప్పున పని చేయించుకోమని ఈ కోడ్ పరోక్షంగా చెపుతుంది. ఇది సూత్రపూర్వకంగా 4-రోజుల వారాన్ని సూచించినా వాస్తవంగా అది అధిక పని గంటలకు దారి తీస్తుంది.


ఈ కార్మిక వ్యతిరేక చట్టాలకు అనుకూల కథన నిర్మాణం ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపార యోధులు మరియు ఆర్థిక కేంద్రిత కంటెంట్ సృష్టికర్తలు దేశ అభివృద్ధి పేరుతో చేస్తున్నారు. "హస్టిల్ కల్చర్"ను ప్రోత్సహించే ప్రభావవంతులు ఎక్కువగా దేశభక్తి భావాలను కలిపి అధిక పనిని "దేశ సేవ"గా చూపిస్తున్నారు. ఎక్కువ పని గంటల చట్టాన్ని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమర్థిస్తున్నారు. ఉదాహరణకు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి భారత యువత వారానికి 70 గంటలు పని చేయాలని సూచిస్తే, ఈ వ్యాఖ్యను మీడియా విస్తృతంగా ప్రచారం చేసింది మరియు కొన్ని బీజేపీ అనుకూల వ్యాఖ్యాతలు దీనిని దేశభక్తి కోణంలో సమర్థించారు. దీనితో పాటు ప్రభుత్వ అనుకూల మీడియా కార్మిక సంస్కరణలను "వృద్ధికి అనుకూలమైనవి" అని చూపిస్తే, కార్మిక సంఘాలు లేదా ప్రతిపక్షాల విమర్శలను "అభివృద్ధి వ్యతిరేకంగా" చిత్రీకరిస్తోంది. భవిష్ అగర్వాల్ (ఓలా క్యాబ్స్ %జజుూ%) మూర్తి పిలుపును మద్దతు ఇచ్చారు. భారత్‌ను ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలంటే ప్రస్తుత తరం గట్టి శ్రమ చేయాల్సిందేనని అన్నారు. సజ్జన్ జిందాల్ (%జీూఔ% గ్రూప్ చైర్మన్) మూర్తి అభిప్రాయాలతో ఏకీభవించారు. బర్నౌట్‌కు బదులుగా నిబద్ధతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశానికి 5-రోజుల పని వారంలాంటి సంస్కృతి సరిపోదని పేర్కొన్నారు. ఎస్.ఎన్.

సుబ్రహ్మణ్యన్ (లార్సన్, టూబ్రో చైర్మన్) 90 గంటల పని వారం ఆలోచనను ప్రతిపాదించారు. ఉద్యోగులు ఆదివారాల్లో కూడా పని చేయాలని కోరారు. ఆయన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు, కుటుంబ జీవనంపై జాతీయ చర్చలకు దారి తీశాయి. మనీష్ తివారి (కాంగ్రెస్ ఎంపీ) కూడా మూర్తి 70 గంటల పని వారం అభిప్రాయానికి మద్దతు ఇచ్చారు. భారతదేశం ఉత్పాదకత పెంచాలనుకుంటే ఇలాంటి పని సంస్కృతి సాధారణంగా మారాలని సూచించారు.

వాట్సాప్ మెసేజ్‌లు, షార్ట్ వీడియోలు మరియు సోషల్ మీడియా ప్రచారాల ద్వారా ఎక్కువ పని చేయడాన్ని గౌరవప్రదంగా చూపించడం, కార్మిక నిరసనలను అలసత్వంగా లేదా అంతరాయంగా చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నూతన చట్టాలు కార్మిక సంఘాల నిరసనలు, సమ్మెలను ప్రభుత్వ అధికరణలు అడ్డుకుంటున్నాయి. కార్మిక సంఘాలతో సంప్రదింపులను తగ్గించి త్రైపాక్షిక చర్చ ప్రక్రియను బలహీనపరుస్తున్నాయి.

**రచయిత**
**డా విజయ్ చంద్ర**
**కార్యదర్శి**
**కాంగ్రెస్ పార్టీ పరిశోధనా విభాగం**

# పాలు..లోపాలు!




పాలు.. చాలాకాలంగా ఆరోగ్యకరమైన ఆహారంలో ప్రధానమైనవిగా ఉంటున్నాయి. కాల్షియం, విటమిన్ డి లాంటి ప్రయోజనాలను శరీరానికి అందిస్తున్నాయి. అయితే, పాలలోనూ పలు లోపాలు ఉన్నాయని కొన్ని పరిశోధనలు తేల్చాయి. ముఖ్యంగా, మహిళల గుండె ఆరోగ్యంపై పాలు గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని హెచ్చరిస్తున్నాయి.

పులియబెట్టని పాలు మహిళల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని తాజా అధ్యయనం ఒకటి హెచ్చరిస్తున్నది. వీటిని ఎక్కువగా తీసుకునే మహిళల్లో గుండె జబ్బుల ప్రమాదం పెంచుతుందని చెబుతున్నది. పురుషులతో పోలిస్తే పులియబెట్టని పాలు తీసుకునే మహిళలకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం 21% ఎక్కువగా ఉన్నదనీ తేల్చింది. బీఎంసీ మెడిసిన్‌లో ఇటీవల ప్రచురితమైన ఈ అధ్యయనం.. పాలలోని లోపాలను ఎత్తిచూపుతున్నది. అయితే, పెరుగు, యోగర్ట్ వంటి పులియబెట్టిన పాల ఉత్పత్తులు.. ఈ విషయంలో ప్రయోజనకరంగా ఉన్నాయని చెబుతున్నది. ఈ అధ్యయనంలో భాగంగా పాల ఉత్పత్తులను ఎక్కువగా తీసుకునే మహిళల ఆరోగ్య వివరాలను పరిశోధకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పులియబెట్టని పాలను రోజుకు 300 మిల్లీలీటర్ల కన్నా ఎక్కువగా తీసుకునే మహిళల్లో కరోనరీ హార్ట్ డిసీజ్ వచ్చే అవకాశం ఉన్నదని తేల్చారు. ఈ పాల వల్ల ధమనులు ఇరుకుగా మారడం, గుండె కండరాలకు తగినంతగా రక్తం అందకపోవడం లాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నదని అంటున్నారు. వీరిలో కార్డియోమెటబాలిక్ ప్రొటీన్లు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయనీ, అవి మధుమేహం, గుండె వ్యాధులు రావడానికి కారణం అవుతాయని చెబుతున్నారు. దీర్ఘకాలంలో గుండెపోటుకూ దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. పులియబెట్టని పాలలో డీ-గెలాక్టోస్ అనే చక్కెర ఉంటుంది. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్‌తోపాటు ఇన్‌ఫ్లమేషన్‌ను ప్రేరేపిస్తుంది.

ముఖ్యంగా మహిళల్లో హార్మోన్లలో తేడాలు, గట్ బ్యాక్టీరియా కారణంగా ఈ ప్రభావాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి ఈస్ట్రోజెన్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయి. ధమనుల గోడ లోపల కొవ్వు, ఇతర పదార్థాలు పేరుకుపోయే పరిస్థితిని పెంచుతాయి. అదే సమయంలో పులియబెట్టిన పాలతో ఈ సమస్య లేదట. అంతేకాకుండా పెరుగువంటి పదార్థాలు గుండెకు ప్రయోజనాలు అందిస్తాయని చెబుతున్నారు. గుండెకు రక్షణగా నిలిచే అనేక బయో యాక్టివ్ సమ్మేళనాలు పెరుగులో సమృద్ధిగా ఉంటాయి.

లాక్టోబాసిల్లస్, బిఫిడోబ్యాక్టీరియం వంటి ప్రోబయోటిన్లు గట్ బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. గుండె జబ్బులకు కారణమయ్యే ఇన్‌ఫ్లమేషన్‌నూ తగ్గిస్తాయి. కాబట్టి మహిళలు పులియబెట్టిన పాలనే ఎక్కువగా తీసుకోవాలని పరిశోధకులు చెబుతున్నారు. డెయిరీ పాలకు బదులుగా.. బాదం, సోయా, ఓట్ పాలను ఎంచుకుంటే మంచిదని సలహా ఇస్తున్నారు.

# వాము



భారతీయులు వాడే అనేక రకాల వంటింటి పోపు దినుసుల్లో వాము గింజలొకటి. వీటిని అనేక రకాల పానీయాల తయారీలో ఉపయో గిస్తారు. వేస్తుంటారు. అలాగే పలు వంటకాల్లోనూ వామును ఎక్కువగా వినియోగిస్తారు. వాము చక్కని సువాసనను కలిగి ఉంటుంది. అలాగే మనకు ఎన్నో రకాల ఆరోగ్యకర ప్రయోజనాలను కూడా వాము అందిస్తుంది.

వామును సంస్కృతంలో దీప్యక అని, హిందీలో అజ వాన్ అని అంటారు. వాము మొక్క సువాసన కలిగి ఉంటుంది. పువ్వులు గుత్తులు గుత్తులుగా ఉంటాయి. ఈ పువ్వులనుంచే విత్తులు వస్తాయి. వాము శరీరంలో వాతాన్ని హరింపజేస్తుంది. శూలలను తగ్గిస్తుంది. జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. కడుపు ఉబ్బరం, ప్లీహవృద్ధిని తగ్గిస్తుంది. వాంతులను తగ్గిస్తుంది. గుండెకు కూడా అత్యంత ఉపయోగకారి. దీని శాస్త్రీయ నామం ట్రాకీస్పెర్మమ్ కాప్టికమ్. వాము భారతీయులకు తెలిసిన గొప్ప ఓషధి. దీనిని భారతదేశమంతటా పండిస్తారు. ఎక్కువగా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, రాష్ట్రాల్లో సాగుచేస్తారు. చలి వాతావరణంలో బాగా పెరుగుతుంది. ఇది తెల్లని పూలు కలిగిన చిన్న ఏక వార్షికపు మొక్క. దీని గింజల నుంచి సుగంధ తైలాన్ని డిస్టిలేషన్ విధానం ద్వారా వేరుపరచి థైమాల్‌గా మార్కెట్ చేస్తుంటారు. వాము సాధారణంగా అన్ని ఇళ్లల్లో కనిపించేదే. సాధారణంగా వామును జంతికలు, మురుకులలో వాడుతుంటారు. వాము జీర్ణశక్తికి మంచిది. వాము జీలకర్ర లా అనిపించినా వాము గింజ జీలకర్ర కంటే పరిమాణంలో చిన్నదిగా ఉంటుంది. రుచి కొంచెం ఘాటుగా, కారంగా ఉంటుంది. రూపంలో చిన్నదైనా, అది చేసే మేలు మాత్రం పెద్దదే. వాము మాత్రమే కాదు, వాము మొక్క ఆకులు కూడా మనకు అద్భుతంగా ఉపయోగపడతాయి. వాటితో ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. కొన్ని వాము ఆకులు తీసుకుని శుభ్రంగా కడగాలి. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో ముందుగా కడిగి పెట్టుకున్న వాము ఆకులను వేసి బాగా మరిగించి డికాషన్ తయారుచేసుకోవాలి. అందులో కొద్దిగా తేనె వేసి వేడిగా ఉండగానే తాగాలి. దీని వల్ల దగ్గు, జలుబు, జ్వరం తగ్గుతాయి. వాము ఆకులతో తయారు చేసిన డికాషన్ ను తాగితే జీర్ణ సమస్యలు పోతాయి. ముఖ్యంగా అజీర్తి తగ్గుతుంది. డయాబెటిస్ ఉన్నవారు వాము ఆకుల డికాషన్ రోజూ తాగితే ఫలితం ఉంటుంది. కొన్ని వాము ఆకులను తీసుకుని బాగా నలిపి వాసన చూస్తే ముక్కు దిబ్బడ పోతుంది. వికారంగా ఉన్నా ఇలా చేస్తే ఆ సమస్య నుంచి బయట పడవచ్చు. వాము ఆకుల డికాషన్ తాగడం వల్ల ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతత కలుగుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది.

**- యామిజాల జగదీశ్**

# 11 నిమిషాలు చాలు



వాకింగ్.. వ్యాయామంలో 'కింగ్'గా గుర్తింపు పొందింది. అనేక పరిశోధనల ఆధారంగా.. ఆరోగ్యానికి, దీర్ఘాయువుకు నడకను మించింది లేదని తేలింది. అయితే.. దీని ప్రయోజనాలను పొందడానికి మైళ్లకు మైళ్లు నడవాల్సిన అవసరం లేదని మరొక అధ్యయనం తేల్చింది. నడక కోసం రోజుకు 11 నిమిషాలు కేటాయిస్తే.. ఆరోగ్యానికి భరోసా దక్కుతుందని బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం వెల్లడిస్తున్నది. ఇందులోభాగంగా, మూడు కోట్ల మందికి సంబంధించిన 196 పీర్-రివ్యూడ్ ఆర్టికల్స్ నుంచి డేటాను విశ్లేషించారు.

ఈ అధ్యయనంలో పాల్గొన్నవారి శారీరక శ్రమ, ఆరోగ్యం మధ్య ఉన్న సంబంధాన్ని పరిశోధకులు ప్రత్యేకంగా పరిశీలించారు. డేటాను విశ్లేషించిన తర్వాత అనేక ఆసక్తికర విషయాలను కనుగొన్నారు. వారానికి 75 నిమిషాలు చురుకైన నడకతో వ్యాయామం చేసేవారిలో ముందస్తు మరణాలు 23 శాతం తక్కువగా ఉన్నట్టు వెల్లడించారు. వీరిలో హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదం 17 శాతం, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఏడు శాతం తగ్గుతుందని తేల్చారు.

వారానికి 75 నిమిషాలు అంటే.. రోజుకు కేవలం 11 నిమిషాలు స్థిరమైన వేగంతో నడవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పరిశో ధకులు చెబుతున్నారు. అయితే, 11 నిమిషాలు దాటిన తర్వాత నడవడం మానేయాలని కాదనీ, రోజుకు కనీసం 5,000 అడుగుల కంటే ఎక్కువ నడిస్తేనే ప్రయోజనం ఉంటుందని అంటున్నారు. ఫిట్‌నెస్ కోసం నడక అలవాటు చేసుకోవాలను కుంటే, రోజుకు 5,000 లకు పైగా అడుగులు వేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని సూచిస్తున్నారు.

2nd pages11.qxd 5/2/2025 8:13 PM Page 5



# కొండప్ప చెరువు పరిశుభ్రతకు చర్యలు

## ఎమ్మెల్యే గంటా



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):-** జీవీఎంసీ 2వ వార్డులోని సంగివలస కొండప్ప చెరువును తక్షణమే శుభ్రం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. చెరువులో పెద్దఎత్తున చేపలు మృతి చెంది దుర్వాసన వస్తున్న నేపథ్యంలో చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బంది లేకుండా బ్లీచింగ్ చేయాలని చెప్పారు. గురువారం చెరువును పరిశీలించిన ఆయన అందులో నీరు కలుషితం కావడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో చెరువును పరిశుభ్రంగా ఉంచేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. చేపలు మృత్యు వాత పడడానికి గల కారణాలను ఆరా తీశారు. అనధికారికంగా ఎవరు చేపలు పెంచుతున్నారో తెలుసుకోవాలన్నారు. పరిసరాల్లోని మద్యం సీసాలను గమనించి రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని పోలీసులకు చెప్పారు. చెరువులో మురుగు నీరు కలవడాన్ని ఆపడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వెంట ఎమ్మార్వో కె.రామారావు, టీడీపీ నాయకులు గాడు అప్పలనాయుడు, నీలకంఠం, గురుమూర్తి రెడ్డి, వెంకట్రావు, రమణ తదితరులు ఉన్నారు.

# జీవనోపాధి కొరకు కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):-** భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మన ప్రియతమ యువ నాయకులు గంటా రవితేజ శుక్రవారం 5వ వార్డు మారికవలస తుఫాన్ షెల్టర్ బిల్డింగ్ లో ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ వారికి స్థిర జీవనోపాధి కొరకు కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభించారు.

ఈ సందర్భంగా గంటా రవితేజ మాట్లాడుతూ సమాజంలో ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ వారికి కూడా వారి జీవనోపాధి మెరుగుపరిచి సమాజంలో వారికి సమాన హక్కు కల్పించే విధంగా ఈ శిక్షణా కేంద్రం ప్రారంభించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో అన్ని రంగాల్లో వారు శిక్షణ పొంది జీవనోపాధే కాకుండా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, నాయకులు మొల్లి రమణ, 5వ వార్డు సెక్రటరీ ఈగల రవికుమార్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకులు అక్కిరెడ్డి రమణబాబు మరణం పార్టీకి తీరని లోటు

## అక్కిరెడ్డి రమణబాబు పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలం అక్కిరెడ్డిపాలెం చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ అక్కిరెడ్డి రమణబాబు మరణం తెలుగుదేశం పార్టీకి, గ్రామానికి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి మండలం, అక్కిరెడ్డి పాలెం గ్రామంలో వారి స్వగృహం నందు అక్కిరెడ్డి రమణ బాబు బౌతికకాయనికి నివాళలార్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి బౌతికకాయం పాడే మోసి అంతిమయాత్రలో పాల్గొని నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. రమణ బాబు అంతిమయాత్రలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగర తీరంలో మహిళ మృతదేహం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):-** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో భీమిలి సాగర తీరంలోని ఫార్చ్యూన్ లేఔట్లో మహిళ మృతదేహం కలకలం రేపింది. శుక్రవారం ఉదయం సగం కాలి ఉన్న మృతదేహాన్ని అక్కడ ఉన్న స్థానికులు గుర్తించి భీమిలి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,దర్యాప్తు చేపట్టారు. మహిళను చంపి మృతదేహాన్ని కాల్చడానికి ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# పిజిఆర్ఎస్ వినతుల పై విచారణ కు ఆదేశించిన కలెక్టర్

## కలెక్టరేట్ చుట్టూ సిసి కెమెరాలు ఏర్పాటు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ కార్యాలయం నుండి వచ్చిన వినతుల పై జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ శుక్రవారం తన ఛాంబర్ లో విచారణ జరిపించారు. అర్జీదారులను, అధికారులను పిలిపించి దరఖాస్తుల పై ముఖా ముఖి విచారణ జరిపారు. డెంకాడ మండలం పెదతాడివాడ కు చెందిన పొంతపల్లి లక్ష్మి తన భూమిని ఆక్రమించారు అనే అంశం పై ఉప ముఖ్యమంత్రి కి దరఖాస్తు చేసుకున్నారు. విచారణ జరపగా తనే ఆ భూమిని అమ్మివేసినట్లుగా రికార్డు లు ఉన్నట్లు గుర్తించారు. ఇదే అంశం పై ఆమె ఇప్పటి వరకు 11 సార్లు పిజిఆర్ఎస్ లో దరఖాస్తు చేసినట్లు గుర్తించారు. ప్రతి సారి దరఖాస్తు రాయడానికి 500 రూపాయలు చెల్లిస్తున్నట్లు ఆమె కలెక్టర్ కు తెలిపారు. ఆమె వెనుక ఒక లాయర్ ఉండి రాయిస్తున్నారనికూడా వివరించారు. కలెక్టర్ సందిస్తూ దీని పై సమగ్ర నివేదికను ఉప ముఖ్యమంత్రికి పంపించాలని డెంకాడ తహసిల్దార్ కు సూచించారు. అదే విధంగా నిరక్షరాస్యులను ప్రలోభ పరచి డబ్బులు వసూలు చేసే వారిని నియంత్రించడానికి కల్లెక్టరేట్ చుట్టూ లోపల, బయట సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలనీ , వాటిని ఏ.ఓ రూమ్ వద్ద పర్యవేక్షించేలా కనెక్షన్ ఇవ్వాలని, అనుమానం ఉండే పట్ల దృష్టి పెట్టాలని పోలీస్ శాఖ వారికీ కూడా లేఖ రాయాలని డి.ఆర్.ఓ కు తెలిపారు.

ముఖ్యమంత్రి ప్రజావాణి లో వంగర మండలం మద్దువలస గ్రామానికి చెందిన పడాల సన్యాసి రావు తన 7 ఎకరాల భూమిని రీ సర్వే లో వేరొకరి పేరు మీద రాసేశారని , న్యాయం చేయాలనీ వేడుకుంటూ అర్జీ ని సమర్పించారు. దీని పై విచారణ జరిపి రెండు రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర రావు కు, సర్వే ఏ.డి రమణ మూర్తి కు కలెక్టర్ ఆదేశించారు.

మంత్రి నారా లోకేష్ కార్యాలయం నుండి కొత్తవలస మండలం గులివిందాడ గ్రామానికి చెందిన డి.టి.నాయుడు తదితరులు జాయింట్ కలెక్టర్ రైత్వారీ పట్టా ఇచ్చిన ఉడ లే అవుట్ ను ప్రభుత్వ జాబితా లో చేర్చారని, ఆ జాబితా నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసారు. దీని పై కూడా రికార్డు లను వెరిఫై చేసి సరిదిద్దాలని తహసిల్దార్ కు ఆదేశించారు

ఈ విచారణ లో డిప్యూటీ కలెక్టర్లు మురళీ, వెంకటేశ్వర రావు, డి.పి.ఓ వెంకటేశ్వర రావు, సర్వే ఏ.డి రమణ మూర్తి, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# రాజధాని పునఃప్రారంభోత్సవం జగన్‌కు చెంపపెట్టు : సి.ఎం రమేష్

## కూటమి ప్రభుత్వ ప్రయత్నం కచ్చితంగా సఫలం అవుతుందని ధీమా వ్యక్తం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఐదు కోట్ల ఆంధ్రుల కలలను సాకారం చేయడానికి నేడు అమరావతి పనుల పునః ప్రారంభానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోడీ సభకు హాజరు అయిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాజధాని నిర్ణయం ఏర్పడిన తర్వాత వేల మంది రైతులు కొన్ని రోజుల వ్యవధిలోనే దాదాపు ముప్పై వేలకు పైగా ఎకరాలు భూ సమీకరణలో ఇచ్చి అత్యాధునికమైన డిజైన్లతో రాజధానులు పనులు ప్రారంభిస్తే రాజధానిని పాడు చేయాలని దురుద్దేశంతో రోడ్లను కూడా తవ్వేసి,అక్కడ ఉన్నా మెటీరియల్‌ను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ్ముకున్నారు అని ఆరోపించారు.గత ఐదేళ్లు నేను చేసింది తప్పుచేశాను పొరపాటు చేశాను అని ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జగన్మోహన్ రెడ్డి క్షమాపణలు తెలియజేయలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రజల ఖజానను దుర్వినియోగం చేసి అమరావతి రాజధాని లేకుండా చేసి విశాఖపట్నంలో వీరవిహంగా సృష్టించి వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసి ఋషికొండ కోటను నిర్మించారన్నారు. జగన్మోహన్ రెడ్డి కి అమరావతి అంటే అందుకు కోపం ద్వేషం అంత పగ జగన్మోహన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నించారు. నేడు జరిగే అభివృద్ధి కార్యక్రమాలను చూడాలన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడిచి పర్మినెంట్గా బెంగళూరు ప్యాలెస్ కు జగన్మోహన్ రెడ్డి వెళ్లిపోవాలని విన్నవించుకున్నారు. ఇప్పటివరకు ప్రజల నుండి దోచుకున్న సొమ్ముతో శాశ్వతంగా రాష్ట్రాన్ని విడిచి బెంగళూరు ప్యాలస్ కి వెళ్లిపోవాలని జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తి రాజకీయాలకు పనికిరారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటువంటి వ్యక్తి రాష్ట్రాన్ని విడిచి వెళితేనే ఆంధ్రప్రదేశ్ కి మంచిదన్నారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్ణీత సమయంలోనే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుంది అని ఇప్పుడు జరిగేది రాజధాని పునర్నిర్మాణం మాత్రమే కాదు ఆంధ్రుల కలల పునరావిష్కరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేయడానికి నేడు అమరావతి పనుల పునః ప్రారంభానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోడీ కి హార్దిక స్వాగతం తెలియజేస్తూ మోడీ సంకల్పం తో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దూరదృష్టి నాయకత్వంతో అమరావతి గ్లోబల్ సిటీగా అవతరించి,దేశానికే తలమానికంగా రూపుదిద్దుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజల కన్న కలలు నిజం అవుతాయి అని ఆకాంక్షించారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం కచ్చితంగా సఫలమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# రైవాడ ఆయకట్టుకు ఎసరు!



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** చింతలపూడి మారిక అదానికి చెందిన రైవాడ ఓపెన్ లూప్ పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టు వల్ల విశాఖ త్రాగునీటికి రైవాడ ఆయకట్టుకు తీవ్రమైన విఘాతం కలుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ అదాని హైడ్రోపవర్ ప్రాజెక్టు పనులకు అవసరమైన భూమి 213.80 ఎకరాల భూ సేకరణకు మారిక గ్రామంలో విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ఈ నెల 23 న ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.ఆ మేరకు వేపాడ మండలంలోని మారిక కొండ, అక్కడి గిరిజనుల జీవ నాధారమైన భూమిని అదానికి కట్టబెట్టాలని చూస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు దీనిని స్థానిక గిరిజనులు, పూర్తిగా వ్యతిరేఖిస్తున్నారని తెలిపారు. విద్యుత్ డిమాండ్ సమయంలో నీటిని పంప్ చేసి విద్యుదుత్పత్తి జరిగేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని అన్నారు నీటి నిల్వ కోసం సమ్మేద పైన ఎగువన ఒక రిజర్వాయర్,సమ్మేద దిగువన మరో రిజర్వాయర్ నిర్మించనున్నారని తెలిపారు. ఈ రెండు రిజర్వాయర్లుతో శారద నదిపై నిర్మించిన రైవాడ జలాశయానికి వచ్చే నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు.అనంతగిరి, వేపాడ మండలాల నుంచి వచ్చే నీటి వాగులను పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టుల నిమిత్తం నిర్మించే రిజర్వాయర్లకు మళ్లిస్తారని తెలిపారు. ఈనీటి ప్రవాహం శారద నదిలోకి రాకపోతే, దీనిపై నిర్మించిన రైవాడ జలాశయానికి నీరు రాకుండా పోతుందని అన్నారు దాదాపు నాలుగున్నర దశాబ్దాల క్రితం నిర్మించిన వారాడ నారాయణమూర్తి రైవాడ జలాశయం కింద దేవరాపల్లి, కె.కోటపాడు, చోడవరం,వేపాడ మండలాల్లో 21,344 ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయని అన్నారు.రైవాడ నీటిని విశాఖ నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రతిరోజూ 15 ఎం జి డి లను విడుదల చేస్తు న్నారని దీనివలన ఇప్పటికే ఆదనపు ఆయకట్టుకు ఆరు వేల ఎకరాలకు సాగు నీరు నిలిపి వేశారని తెలిపారు విశాఖ నగర ప్రజలకు సంబంధించి దాదాపు 5.50 లక్షల మందికి పైగా తాగు నీటి సౌకర్యం రైవాడ జలాశయం ద్వారా లభిస్తోందని అన్నారు. విద్యుదుత్పత్తి కోసం ఆదాని రిజర్వాయర్లకు ఈ నీటిని మళ్లిస్తే దీని కిందనున్న ఆయకట్టు,భూములు విశాఖ నగర ప్రజలకు తాగునీరు ప్రశ్నార్థం కానుందని తెలిపారు వెయ్యి మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఆదాని పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు.ఈ ప్రాజెక్టుకు అవసరమైన నీటివనరుల లభ్యతపై నివేదిక ఇవ్వాలని జలవనరుల శాఖాధికారులను ఆదేశించిందని జలాశయం పైన పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు నిర్మిస్తే దానికింద ఉన్న ఆయకట్టు దెబ్బతింటుందని జలవనరులు శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారని కాని ఈనివేదికను కాదని అధికారుల మెడపై కత్తి పెట్టి ఒత్తిడి తెచ్చి నీటి లభ్యతపై అనుకూలంగా నివేదిక తయారు చేసారని తెలిపారు.ఆదాని ప్రతి నిధులు ఈ ప్రాజెక్టు నిర్మాణంపై సర్వే జరిపి ప్రభుత్వం తయారు చేసిన నివేదిక ఆధారంగానే అదాని సంస్థ ముందుకు వెలుతుందని తెలిపారు,రైవాడ జలాశయం ఆయకట్టుకు సాగునీరు లేకపోయినా, విశాఖ నగర ప్రజలకు తాగునీరు ఇవ్వక పోయినా ఆధాని ప్రాజెక్టుకు అంట కాల్లేకుండా అనుమతులు మంజూరుకు చేసేస్తున్నారని తెలిపారు. దీంతో అధికారులను ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందని తెలిపారు ఇంతటి దుర్మార్గానికి వడి గట్టిన కూటమి ప్రభుత్వ ని ప్రజలు గునపాఠం చేప్పక తప్పదని హెచ్చరించారు వెంటనే నోటిఫికేషన్ రద్దుచేయాలని ప్రజా ఉద్యమాన్ని ఉద్రుతం చేస్తామని వెంకన్న హెచ్చరించారు.

# సభ్యత్వం కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా: గెడ్డం బుజ్జి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలంలో టి. సుబ్బురాంరెడ్డి కళ్యాణ మండపంలో జనసేన క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి మాట్లాడుతూ జనసేన క్రియాశీలక సభ్యత్వం కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా వంటిదని అన్నారు. అనంతరం నియోజకవర్గంలో ఎక్కువ సభ్యత్వాలు చేసిన గెడ్డం చైతన్య, నల్లల రత్నాజి మరియు తుమ్మల శ్యామ్ కిషోర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు, జనసేన నాయకులు తోట నాగేష్ , ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవవరపు రఘు,, మండల అధ్యక్షులు, యగదాసు నానాజీ, వెలగా సుధాకర్ రావు, ఆచంట దొర, పప్పల శివ, తుమ్మల శ్యామ్ కిషోర్, ఎంపీటీసీ మాకినీడి చిట్టిబాబు ,ప్రజా ప్రతినిధులు, క్రియా వాలంటీర్లు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## డీఎస్సీ - సోషల్ (స్కూల్ అసిస్టెంట్)

### స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం( 10 వ తరగతి)

1. భారతదేశ రాజ్యాంగాన్ని 'రాజ్యాంగ సభ' రూపొందించి , ఆమోదించింది.
2. కొత్త రాజ్యాంగం కొరకు 1946లో రాష్ట్రాలకు ఎన్నికలు జరిగాయి , తర్వాత రాజ్యాంగ సభకు ఎన్నికలు జరిగాయి.
3. రాజ్యంగ సభ సభ్యులను రాష్ట్ర శాసన సభలు పరోక్షంగా ఎన్నుకున్నాయి.
4. 1946 లో క్యాబినెట్ మిషన్ ఏర్పాటైంది.
5. రాజ్యాంగ సభకు రాష్ట్రాల నుండి 292 మంది సభ్యులు ఎన్నిక కాబడ్డారు.
6. రాజ్యాంగ సభకు సంస్థానాల నుండి 93 మంది ఎన్నికైనారు.
7. రాజ్యాంగ సభకు 26 మంది షెడ్యూల్డ్ కులాల నుండి ఎన్నికైనారు.
8. రాజ్యాంగ సభలో తొమ్మిది మంది మహిళలు కూడా ఉన్నారు.
9. రాజ్యంగ ముసాయిదా కమిటీ చైర్మన్ – డా.బి.ఆర్.అంబేద్కర్.
10. రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు – బాబూ రాజేంద్ర ప్రసాద్

– డా.పి.వి.రామ్, ఎం.ఏ, బి.ఈడి, పి.హెచ్.డి

విశాఖ సమాచారమ్ 9553574250

# విజయానికి కీలకం సైకాలజీ



'తరగతి అన్వయం, విద్యా మనస్తత్వశాస్త్రం'గా పేర్కొన్న సైకాలజీలో అన్వయం (అప్లికేషన్)తో కూడిన ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నల నిడివి కూడా ఎక్కువ ఉండే ఈ పేపర్.. పరీక్ష విజయంలో కీలక పాత్ర వహిస్తుంది.

**మనోవిజ్ఞాన శాస్త్రం**

టెట్‌లో అడిగిన ప్రశ్నల స్థాయికీ, ప్రస్తుతం టీఆర్‌టీలో అడిగే ప్రశ్నల స్థాయికీ పూర్తిగా భిన్నత్వం ఉండటం ఈ విభాగపు ప్రత్యేకత. అంటే తరగతి గదికి అనుప్రయుక్తమైన ప్రశ్నలుంటాయి.

**సిలబస్ ప్రకారం...**

**అభ్యసనం:** బోధన ద్వారా విద్యార్థులలో జరిగే ప్రవర్తనా మార్పులకు సంబంధించిన అంశాలు, విద్యా మనోవిజ్ఞానంలో ప్రాధాన్యం వహించిన పావ్‌లోవ్, స్కిన్నర్, థారన్‌డైక్, కోహెలర్, వైగాట్ స్కీ, పియాజెల వివరణాత్మక అనుప్రయుక్తమైన అభ్యసన బదలాయింపు వంటివి ముఖ్యం. విద్యార్థి అభ్యసనానికి ప్రాధాన్యం కలిగిన ప్రేరణ, స్మృతి, విస్మృతితో పాటు భావావేశ మానసిక చలనాత్మక రంగ అంశాలపై మార్కులున్నాయి. వీటన్నింటి అవగాహన, వినియోగం ప్రధానం.

**వైయక్తిక భేదాలు ప్రజ్ఞ:** ఉపాధ్యాయుడు తన పాఠాన్ని విద్యార్థులందరికీ సఫలీకృతం చేయడానికి ఈ యూనిట్‌పై అవగాహన తప్పనిసరి. విద్యార్థుల మధ్య ఉండే తేడాలు, విద్యార్థులను ప్రభావితం చేసే ప్రజ్ఞ, అభిరుచులు, వైఖరులు, సహజ సామర్థ్యాలు, సృజనాత్మకత వంటివి ముఖ్యమైనవి.

**మూర్తిమత్వం:** ఇది విద్యార్థి మానసిక సన్నద్ధతకూ, వికాసానికీ ముఖ్యమైనది. ఈసారి నూతనంగా మూర్తిమత్వ పరీక్షలు, మూర్తిమత్వం సిద్ధాంతాలకు ప్రాధాన్యం ఉండే అవకాశం ఉంది. మానసిక ఆరోగ్యం, సంఘర్షణ, రక్షక తంత్రాలపై ప్రశ్నలు రావొచ్చు.

**పెరుగుదల– వికాసం:** ఈ యూనిట్‌ను ఎస్జీటీలకు మాత్రమే కేటాయించారు. పిల్లల వికాసాన్ని తెలుసుకోవడానికి ఈ యూనిట్ అతి ప్రధానమైంది. దీనిలో శిశు, భౌతిక, మానసిక, సాంఘిక, ఉద్వేగ, సంజ్ఞానాత్మక, నైతిక, భాషా వికాసాలు ముఖ్యం. సిలబస్‌ను అనుసరించి పియాజే, కోల్‌బర్గ్, నోమ్‌ఛామ్‌స్కీ, కార్లో రోజర్స్ సిద్ధాంతం ముఖ్యమైనవి.

# మృతురాలి అంత్యక్రియలకు డాక్టర్ కందుల ఆర్థిక సాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** సేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్న విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా నేరుగా వారిని కలుసుకొని తన పరిధి మేరకు సాయం చేస్తున్నారు.

దీనిలో భాగంగానే 32వ వార్డు ఏడుగుళ్ళ ప్రాంతంలో మృతి చెందిన వందేళ్ళ అప్పయ్యమ్మ అంత్యక్రియలకు ఆయన ఆర్థిక సహాయం చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ వార్డులోనే కాకుండా నియోజకవర్గంలో కూడా ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా తాను ముందు ఉండి వారికి తన సేవలు అందజేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో తాను మరిన్ని మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు.

తనకు అన్ని విధాలుగా సహకరిస్తున్న కూటమి నాయకులు అలాగే వార్డు ప్రజలు జనసైనికులు, వీర మహిళలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

2nd pages11.qxd 5/2/2025 8:13 PM Page 6



# చింతపల్లి ఏజెన్సీలో బంద్ సంపూర్ణం

- ఆదివాసి ప్రత్యేక డి ఎస్ సి ప్రకటన చేయాలి
- జి. ఓ నెం.3 ని పునరుద్ధరణ చేయాలి
- ఆదివాసి గిరిజన సంఘం



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర మన్యం బంద్ చింతపల్లి ఏజెన్సీలో శుక్రవారం సంపూర్ణంగా జరిగింది. బంద్ కారణంగా శుక్రవారం చింతపల్లి లోని కిరాణా షాపులు, వస్త్ర దుకాణాలు, టీ దుకాణాలు, భోజనం హోటల్ తో పాటు ఇతర వ్యాపార సంస్థలు అన్ని స్వచ్ఛందంగా మూతపడ్డాయి. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ బంద్ కారణంగా బోసిపో యింది.నర్సీపట్నం - చింతపల్లి టూ స్టాప్ సర్వీస్ మినహా, చింతపల్లి మీదుగా ఇతర ప్రాంతాలకు(సీలేరు కేడీపేట పాడేరు) వెళ్లే ఆర్టీసీ బస్ సర్వీసులు తిరగ లేదు.

బంద్ నేపథ్యంలో గిరిజన సంఘాల నాయకులు ఉదయాన్నే స్థానిక హనుమాన్ జంక్షన్ (టి జంక్షన్) వద్దకు చేరుకున్నారు. బంద్ సందర్భంగా జి ఓ నెంబర్ 3 ని పునరుద్ధరించాలని, గిరిజన ప్రత్యేక డి ఎస్ సి ఆర్డినెన్స్ తీసుకు రావాలని, గిరిజన ప్రాంతంలో శత శాతం ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు మెగా డీఎస్సీ నుండి మినహాయింపు ఇవ్వాల%శీ%టూ గిరిజనులు నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డారు. ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ,పాడేరు ఏజెన్సీ ఐటీడీఏ పరిధిలో 766 పోస్టుల్లో ఆదివాసులకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమేనన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమ్మలు చేయడంతో ఆదివాసి యువతకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతంలో 94 శాతం నివాస ముంటున్న గిరిజనులకు 6 శాతం ఉద్యోగాలు కేటాయించి గిరిజనేతరులకు 94 శాతం ఉద్యోగాలు కేటాయించడంపై ప్రభుత్వం పై వారు ధ్వజ మెత్తారు. జీవో నెంబర్ 3 రద్దు తో, ఆదివాసీ నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలు అందక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అరకు ప్రాంత పర్యటనలో భాగంగా జీవో నెంబర్ 3 కి కట్టుబడి ఉన్నామని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దాన్ని పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఏడాదిగా వస్తున్న నేటికీ ఆ హామీ నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. మెగా డీఎస్సీ లో అల్లూరి జిల్లాకు (పాడేరు)కు 400 పోస్టులకు గాను ఆదివాసీలకు కేటాయించింది కేవలం 24 పోస్టులు మాత్రమేనన్నారు. ప్రభుత్వం న్యాయం చేస్తామని చెబుతూనే మెగా డీఎస్సీ ప్రకటనతో ఆదివాసీ నిరుద్యోగ యువతను దగా చేసిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని ఈ సందర్భంగా గిరిజనులు డిమాండ్ చేశారు. ఈ బంద్ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, వెంకట ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు, వైకాపా నాయకులు సింహాచలం, మచ్చలింగం, గిరిజన సంఘం నాయకులు బోనంగి చిన్నయ్య పడాల్, ధనుంజయ్, కాగి వెంకాయ్యమ్మ, మాజీ ఎంపీపీ కవడం మచ్చమ్మ లతో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఇలా ఉండగా గిరిజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ నేపథ్యంలో పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్ ఆదేశాల మేరకు చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా పర్యవేక్షణలో స్థానిక సీఐ ఎం వినోద్ బాబు సూచనలతో ఎస్ఐ లు వెంకటేశ్వరరావు, రమణ లు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకున్నారు.,అలాగే అనుమానిత ప్రాంతాలపై నిఘా ఏర్పాటుచేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.

## కశింకోట కేజీబీవీ కాలేజీకు నిధులు మంజూరు చేయించిన కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మాజీ మంత్రి అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ కశింకోట మండలం తేగాడ లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కాలేజీ బిల్డింగ్6 డర్మెంటరీలు. 2.టాయిలెట్ బ్లాక్లు నిర్మాణానికి కోటి 68 లక్షల రూపాయలనిదులు మంజూరు చేయించారు.ఈ డార్మెంటరీలు, టాయిలెట్ బ్లాక్ లో నిర్మాణాల వలన విద్యార్థినిలకు వసతి, టాయిలెట్స్ సమస్య తీరినట్లే అవుతుంది.

ఈ నిధులు కేటాయించ డా నికి కృషి చేసిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి, ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని అనకాపల్లిజనసేన పార్టీ కార్యాలయం తెలిపింది.

## ట్రాఫిక్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** నర్సీపట్నంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతుందని దీనిని తక్షణమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీలోని 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య అధికారులను కోరారు. పట్టణంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న సమయంలో కూడా భారీ వాహనాలు ప్రధాన రహదారిలో సమయపాలన లేకుండా తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయన్నారు. ముఖ్యంగా పాఠశాలలు విడిచి పెట్టే సమయంలో మరింత ట్రాఫిక్ ఇబ్బందులు ఉంటున్నాయన్నారు. చాలాచోట్ల కమర్షియల్ బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ లో సెల్లార్ పార్కింగ్ చూపించి సెల్లార్ కూడా అద్దెకిచ్చుకుంటున్నారని, దీనితో రోడ్లపై ద్విచక్ర వాహనాలు, కార్లు పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయని ధ్వజమెత్తారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి నర్సీపట్నంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## బూర్లె సాయి కుమార్ పదవీ విరమణ వేడుక

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** అంకితభావంతో విధులు నిర్వహించి అందరితో ఆత్మీయంగా మెలిగే బూర్లె సాయి కుమార్ సేవలు ప్రశంసనీయమని పోస్టల్ అధికారులు కే శ్రీరాములు,డీఎస్ యూ ఎన్ రెడ్డి,ఈజెవీ లక్ష్మి,ఎస్ ప్రకాశరావు,పీ బాబూజీ రావు,వై శైలజ,ఎంవీ కృష్ణా రావు,బీ గంగాధర రావు లు కొనియాడారు.2010 లో పోస్టల్ ఆర్ఎంఎస్ లో సూపర్వైజర్ గా చేరి ఏప్రిల్ 30 న పదవీ విరమణ చేసిన బూర్లె సాయి కుమార్ కు పోస్టల్ అధికారులు, బంధుమిత్రులు,సన్నిహితులు గురువారం వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో ఆత్మీయ పదవీ విరమణ సభ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాయి కుమార్ పోస్టల్ శాఖలో అందించిన అత్యుత్తమ సహకారానికి అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.గత పదిహేను సంవత్సరాలుగా మంచి, చెడు విషయాలు పంచుకున్నామన్నారు. సాయికుమార్ కృషి,అంకితభావం ఎప్పటికీ మర్చిపోలేమన్నారు.భారత మాత ముద్దుబిడ్డగా మిలటరీలో విధులు నిర్వహించిన సాయికుమార్ తో పదిహేనేళ్ళు విధులు నిర్వహించడం తమకు గర్వకారణమన్నారు. విశ్రాంత జీవితాన్ని మరింత ఉత్సాహంగా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం వందలాదిగా హాజరైన పోస్టల్ అధికారులు,సహచర సిబ్బంది,బంధుమిత్రులు, చిన్ననాటి మిత్రులు సాయి కుమార్ ను పూలమాలలతో,పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహూకరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. చివరిగా సాయికుమార్ మాట్లాడుతూ పదవీకాలంలో తనతో ఎంతో ఆత్మీయంగా మెలిగిన సహచరులకు, తనకు సహకరించిన అధికారులకు, తనకు వెన్నుదన్నుగా నిలిచిన కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, చిన్ననాటి స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల సాధారణ సర్వసభ్య సమావేశం




**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. గత సమావేశం లో ప్రజా ప్రతినిధులు అడిగిన సమస్యలు పై వివరణ ఇస్తూ, వాటి సమాధానాలు పై అన్ని శాఖల అధికారులు వారి నివేదికను చదివి వినిపించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయం , విద్య, ఆరోగ్య , గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణ, తదితర శాఖల అధికారులతో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిధులు వారి పంచాయతీ సమస్యలకు శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, ప్రతి శాఖలపై రివ్యూ లు జరుపుతూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్న మన మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానం లో నిలుపాలని ఎంపీపీ తెలిపారు. పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో వేతన దారులకు గిట్టుబాటు కూలి అయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని, వేసవి తాపం నుండి ఉపశమనం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, గ్రామాల్లో సమస్యలు లేకుండా వేసవి ఎద్దడిని తట్టుకునేట్టు నిరంతరం మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అన్నారు, జల జీవన్ మిషన్ పనులను గుత్తేద్దారులు సకాలంలో పూర్తిచేసి ఇంటింటికి త్రాగునీరు అందించాలని అన్నారు. మిగతా శాఖల్లో సకాలంలో ఉండే పనులును పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ధర్మ రావు , తహసిల్దార్ అంబేద్కర్, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, ప్రభుత్వ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## పనుల నాణ్యతా లోపాలు సహించేది లేదు

- అవసరమైన పనుల మంజూరుకు అంచనాలు తయారు చేయండి
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**జి.మాడుగుల/పెదబయలు, (విశాఖ సమాచారమ్):-** పెదబయలు మండలం ఎగువ పేడపల్లి గ్రామంలో జల్జీవన్ మిషన్ ద్వారా జరుగుతున్నగ్రావిటీ పథకం పనులు నాణ్యతలో లోపాలు ఉంటె సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెదబయలు మండలంలో పలు గ్రామాలు సందర్శించి గ్రామస్తుల తో మాట్లాడారు. గ్రామస్తులు జిల్లా కలెక్టర్ వారికి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పలు సమస్యలపై నివేదించారు. జడిగూడ గ్రామంలో త్రాగునీటి సమస్య ఉన్నందున గ్రావిటీ స్కీం మంజూరు చేయాలని గ్రామస్తులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేసారు. అయితే గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం కింద ఎనిమిది లక్షలు మంజూరై ఉందని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే పనులను ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు గ్రావిటీ పథకానికి సంబంధించిన వారి గ్రామ సమీపంలో కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచినీటి ఊటను కలెక్టర్ సందర్శించారు. సదరు ఊట ప్రదేశంలో సక్రమంగా కుండీని నిర్మించి చుట్టుపక్కల ప్లాంటేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. అంగన్వాడి కేంద్ర0 మరమ్మత్తులకు అంచనాలు వేసి పంపిస్తే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనబంగి గ్రామ0లో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనము పూర్తికి కూడా అంచనాలు తయారుచేసి ప్రతిపాదనలు సమర్పించాలని మండల ఇంజనీర్ ను ఆదేశించారు.వనబంగి గ్రామపంచాయతీకి చెందిన గడ్డి వలస గ్రామస్తులు వై. పేడపల్లి నుండి గడ్డి వలస వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని, వనబంగి సర్పంచ్ వనబంగి గ్రామ పంచాయతీ పరిధిలోగల దిగువ పేడపల్లి దమ్ము గూడ పనసపుట్టు, తోటలగొంది, డుంబా గూడ గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించాలని కోరగా అందుకు అవసరమైన అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీల అభ్యర్థన మేరకు నిమ్మ గుంట నుండి సీకరి పంచాయితీ లబ్జరి వరకు కిలోమీటర్ వరకు తారు రోడ్డు నిర్మాణం కొరకు కూడా ప్రతిపాదనలు పంపించమని ఆదేశించారు. జడిగూడ గ్రామం నుండి కొర్ర హరికి సదరం సర్టిఫికెట్ ఉన్నప్పటికీ వికలాంగుల పింఛను మంజూరు కావట్లేదని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా తదుపరి ప్రభుత్వం ఉత్తర్వులు వచ్చిన తర్వాత పింఛను మంజూరుకు ప్రతిపాదించాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణయ్య తాసిల్దార్ జి. రంగారావు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, గ్రామీణ నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మత్స్యలింగం, మండల ఇంజనీరింగ్ అధికారి శివరామయ్య, ఫైర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాముడు, డి ఆర్ డి ఎ ఏపీఎం దేవమంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీఓ సూరిబాబు, వైస్ ఎంపీపీ శ్రీ కొర్ర రాజబాబు, కన్సల్టెంట్ శ్రీ పార్థసారథి, వనబంగి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్రా కాసులమ్మ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వర్గ పోరుతో అభివృద్ధి ఆపొద్దు

### జనసేన యువజన నాయకుడు కోరిబిల్లీ పరి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** గత ప్రభుత్వంలో కూడా కొన్ని వార్డులో కొన్ని గ్రామాల్లో అభివృద్ధి నోచుకోలేదు అని,ఎలక్షన్లలో అందరూ కూడా కలిసి మెలసి ఐక్యతగా ఉండి వార్డ్ యువజన నాయకులు,కార్యకర్తలు అందరు పనిచేసారు అని,అప్పుడు మాత్రం మీరు ఏ వర్గం వారు అనలేదు. ఎలక్షన్ అయిపోయిన తర్వాత అభివృద్ధి జరుగుతున్న సమయంలో వర్గాలు పేరు చెప్పి అభివృద్ధి జరగకుండా ఆపుతున్నారు అని జనసేన యువజన నాయకులు కోరుబెల్లి పరి ఆవేదన చెందారు. మీరు ఆ వర్గం వారు, ఈ వర్గం వారు అని చెప్పి కాలయాపన చేస్తున్నారు అని ఆయన అన్నారు.దయచేసి మీ పెత్తనాలు ఎవరికి పదవులు ఇచ్చారో,ఎవరికి ఉద్యోగాలు ఇచ్చారో, ఎవరికి కాంట్రాక్ట్ ఇచ్చారో వాళ్ల మీద పెత్తనాలు చేయండి కానీ అభివృద్ధి మీద కాదు అని ఆయన అన్నారు.కార్యకర్తలకు గౌరవము ఇవ్వక, పదవులు ఇవ్వక,అభివృద్ధి చేయక, మీరు పెత్తనాలు చేయకండి అని ఆయన ఆరోపించారు. అనకాపల్లి గ్రామం కాదు ఒక జిల్లా దయచేసి ఇంచార్జిలు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి చెడ్డపేరు తేవద్దు అని, పదవి ఉన్నది అని అధికారుల మీద పెత్తనం చేయడం సరికాదు అని, గత వైసిపి ప్రభుత్వం ఇలా చేయడం వల్ల చాలామంది పార్టీ మారి టీడీపీ,బీజేపీ,జనసేన లో జాయిన్ అయ్యి కష్టపడితే అభివృద్ధి అవుతుందని పనిచేయడం జరిగింది అన్నారు. ఇప్పుడు ఇక్కడ కూడా ఇలా జరిగితే అధి నాయకులను కలిసి అనకాపల్లి జిల్లా సమస్యల గురించి చెప్పడం జరుగుతుంది అని ఆయన హెచ్చరించారు.

## నేడు వైకాపా పదవీ బాధ్యతల స్వీకారోత్సవం

### కార్యకర్తలు నాయకులు తరలి రావాలి
### మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి నాయుడు

**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** ఈనెల 5వ తేదీ సోమవారం ఉదయం10 గంటలకు అనకాపల్లి రింగ్ రోడ్డు నందు పెంటకోట కన్వెన్షన్ హాల్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొత్స సత్యనారాయణ, రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని మండల వైకాపా అధ్యక్షులు తెలిపారు. అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గుడివాడ అమర్నాథ్, సమన్వయకర్తగా కరణం ధర్మశ్రీ, పరిశీలకులుగా శోభా హైమావతి పదవి బాధ్యతల స్వీకారోత్సవం మరియు అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడుతుంది అని మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ముక్కా.మహాలక్ష్మి నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమానికి రావికమతం మండలానికి సంబంధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## జిల్లా వ్యాప్తంగా 1.22 లక్షల మందికి రూ.51.49 కోట్లు లబ్ది

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**జి.మాడుగుల/పెదబయలు, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛను పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పెదబయలు మండలం, వనబంగి పంచాయతి మారుమూల పివిటిజి గ్రామమైన జడిగూడలో కలెక్టర్ స్వయంగా ఫించన్ల పంపిణీని చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కేటగిరీల కింద లబ్దిదారులకు పింఛన్లు ప్రతి నెలా ఒకటవ తేదీన అందజేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దానిని అమలు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఫించన్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,22,403 మందికి రూ. 51,48,66,500 లు లబ్ది చేకూరుతుందన్నారు.మొదటి రోజైన గురువారం సాయంత్రం 06.00 గంటల సమయానికి సుమారు 94.39 శాతం మందికి ఫించన్లు పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో మొత్తం 1,22,403 మందికి రూ. 51,48,66,500లు పింఛన్లు మంజూరు కాగా సాయంత్రం 06.00 గంటలకు 1,15,533 (94.39%) మందికి రూ.48,49,80,500లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మురళి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణయ్య తాసిల్దార్ జి. రంగారావు, డి ఆర్ డి ఎ ఏపీఎం దేవమంగా, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీఓ సూరిబాబు, వైస్ ఎంపీపీ కొర్ర రాజబాబు, వనబంగి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్రా కాసులమ్మ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకంబిక సన్నిధిలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సూర్య కుమారి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్య కుమారిఅమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆమెకు తీర్థ ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో. పండగ ప్రత్యేక అధికారిని కే శోభారాణి,సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపల్లి రాంబాబు, ఆలయ ధర్మకర్తలుసూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగులరాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలసిన డిసిసిబి చైర్మన్ కోన తాతారావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ని శివాజీ పాలెం కార్యాలయంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కోన తాతారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పెద్దలు తాతారావుకి శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రావడానికి కృషి చేసిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు సహకారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

2nd pages11.qxd 5/2/2025 8:13 PM Page 7



# ఘనంగా ఆదిశంకరాచార్య జయంతి వేడుకలు



**అనపర్తి, (విశాఖ సమాచారమ్):-** అద్వైత మత స్థాపన చార్యులు జగద్గురు ఆదిశంకరాచార్యులు జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనపర్తి గ్రామంలోని సనాతన ధర్మ పరిరక్షణ సమితి గా విరజిల్లుతున్న శ్రీ బాల రాజేశ్వరి పీఠం సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి సురేష్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆది శంకరుల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ శర్మ మాట్లాడుతూ సనాతన ధర్మమునకు ముప్పు ఏర్పడుతుంది ఈ పరిస్థితుల్లో వేద ప్రమాణికమైన సనాతన ధర్మ వైభవాన్ని పునరుద్ధరించడానికి ఆది శంకరాచార్యులు జన్మించారని వారి బోధనలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను సేవించడం ప్రతి మనిషి యొక్క ధర్మమని మానవులు ధర్మాలను కర్తవ్యాలను విడనాడ రాదని ప్రబోధించిన వ్యక్తి ఆదిశంకరాచార్యులు అన్నారు. ప్రపంచ శాంతికి ఆదిశంకరాచార్యులు అద్వైత మత బోధనలే కారణమని సనాతన ధర్మాన్ని కాపాడేందుకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాలినడకన ధర్మ ప్రచారాన్ని చేపట్టిన మహా గురువు ఆదిశంకరాచార్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా హైదరాబాద్ చెందిన బిహెచ్ఎల్ నారాయణరావు విజయలక్ష్మి దంపతులు రెడ్డి రామ మోహన రావు సర్వ లక్ష్మీ దంపతులు రెడ్డి సతీష్ నాగదేవర బాలాజీ శర్మ తదితరుపాల్గొని స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాద స్వీకరించారు.

# రాష్ట్ర మన్యం బంద్ జి. మాడుగులలో విజయవంతం



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులకే ఉద్యోగాలు కల్పించాలని ప్రత్యేక డీఎస్సీలో గిరిజ న నిరుద్యోగులతోనే భర్తీ చేయాలని గిరిజన సంఘం నాయకులు సాగిన ధర్మాన్నపడా ల్. డీఎస్సీ సాధన కమిటీ మండల అధ్యక్షులు మత్స్యరాస నారాయణరాజు డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతం రాష్ట్ర బంద్ బంద్ సందర్భంగా జి మాడుగుల నిరసన వ్యక్తం చేశారు. ఈ బందుకు మద్దతుగా వ్యాపారులు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసి వేశారు ప్రైవేట్ వాహన జీప్ లో ఆటోలు యూనియన్లు మద్దతు తెలిపాయి. అలాగే జిమాడుగుల 17 పంచాయతీల్లోని ప్రజా ప్రతినిధులు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు పలికి బందులో గిరిజన సంఘ నాయకుడు ది నబంధు. జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు గబ్బాడి శేఖర్. సర్పంచులు కిముడు రాంబాబు రామకృష్ణ . మాసాడి బాలన్న. పలాస కృష్ణమూర్తి సాగిని కోటేశ్వరరావు. కొండపల్లి రాంబాబు. పలు పార్టీల నాయకులు గిరిజనసంఘం నాయకులు పాల్గొన్నారు.

# 9 నెలలుగా పరారీలో ఉన్న నిందుతుడి అరెస్టు



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** గత తొమ్మిది నెలలుగా పోలీసుల నుండి తప్పించుకు తిరుగుతున్న ముద్దాయి కర్రి అజయ్ కుమార్ ను గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు నర్సీపట్నం పట్టణ సీఐ జి గోవిందరావు తెలిపారు. గత ఏడాది పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక హత్యాయత్నం కేసులో నిందితుడు ఏ 3గా ఉన్నాడని, నాటినుండి పోలీసులకు దొరకకుండా తప్పించుకు జరుగుతున్నాడని, గురువారం నిందితుడుని అదుపులోకి తీసుకున్నామని సీఐ తెలిపారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలపై నాలుగు రోడ్డుల కూడలిలో సమ్మె



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (సిహెచ్ఓ)ల సమస్యలు పరిష్కారానికి శుక్రవారం జిల్లా కేంద్రం అనకాపల్లి పట్టణంలోని నాలుగు రోడ్డుల కూడలి వద్ద సమ్మె నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం ఆరు సంవత్సరాలు దాటిన ప్రతి సిహెచ్ఓ లను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలని, ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్, పని ఆధారత ప్రోత్సాహకాలు, ఈపీఎఫ్ఓ పునరుద్ధరించాలని, డిమాండ్ల పై ఈ ఆందోళన నిర్వహించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28వ తేదీ నుంచి సమ్మె నిర్వహిస్తున్న సిహెచ్ ఓ లు అనకాపల్లిలో ఈ ఆందోళన నిర్వహించడం జరిగింది. జిల్లాలోని 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సిహెచ్వోలు సమ్మె లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కోశాధికారి, ఏపీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ వి.వి. శ్రీనివాసరావు సంపూర్ణ మద్దతును తెలియజేసి సిహెచ్ ఓ ల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, ప్రభుత్వాలు తక్షణమే డిమాండ్లు పరిష్కారానికి చర్చలు జరిపి ప్రజా సేవలు పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసీఏ స్టేట్ కోఆర్డినేటర్ యస్ వినోద్ కుమార్ నాయక్, జనరల్ సెక్రటరీ బి. సందీప్ కుమార్, సి. హెచ్ఓ. లు జి. భవాని, జి. యమునా, కె అశ్విని, టి. కళ్యాణి, బి . సుధాకర్, ఆర్. అప్పలనాయుడు , పి. రాజశేఖర్, సి హెచ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో సాఫ్ట్వేర్ ఉద్యోగిని మృతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖ నగరం కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో, మురళీనగర్ అయ్యప్ప నగర్ సాఫ్ట్వేర్ ఉద్యోగిని కరెంట్ షాక్ తో శుక్రవారం మృతి చెందారు. పద్మవతి (29) పాల ప్యాకెట్లు, రెండో అంతస్తు నుంచి కేబుల్ వైర్ ద్వారా పైఅంతస్తుకు తీస్తున్న క్రమంలో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు ఆమె భర్త అజయ్ 5వ పట్టణ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న 5వ పట్టణ పోలీసులు, సీఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కు కేజీహెచ్ కు తరలించారు.

# అమరావతి పునర్నిర్మాణ సభ హాజరైన గిడ్డి ఈశ్వరి



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** అమరావతి పునర్నిర్మాణ సభకు తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు శ్రీమతి గిడ్డి ఈశ్వరి హాజరయ్యారు. భారత్ ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ అమరావతి పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ఈ సభలో పాడేరు నియోజకవర్గం 5 మండలాల కూటమి నాయకులతో కలిసి ఈశ్వరి పాల్గొన్నారు.

# పబ్లిక్ గ్రీవెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** దక్షిణ నియోజకవర్గం పరిధిలో సీతంపేట కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ డే లో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు రకాల సమస్యలపై వచ్చిన వినతి పత్రాలను నేరుగా స్వీకరించారు.

అనంతరం ఆ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ వార్డునుంచి ప్రజలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# రావాడ పంచాయితీలో రీసెర్వే



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ మండలం రావాడ పంచాయితీలో రీ సర్వే కార్యక్రమాన్ని పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శుక్రవారం సర్వేనెంబర్ 1 లో పూజా కార్యక్రమం చేసి సర్వేని ప్రారంభించారు . ఈ సర్వే ను విజయవంతంగా పూర్తి చేయాలని రాజకీయానికి అతీతంగా రైతులకు ఇబ్బంది లేకుండా పూర్తిచేయాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల మెజిస్ట్రేట్ తహసిల్దార్ అంబేద్కర్, మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న, సర్పంచ్ మొటూరు సన్యాసి నాయుడు , సారిపల్లి జోగి నాయుడు, కావలి అప్పలరాజు, డిటి శ్రీనివాస్ , మండల సర్వేయర్ సాయి కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** యూనివర్సల్ యునైటెడ్ క్లబ్ గ్రంథాలయం ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈరోజు నుండి నెల రోజుల వరకు ఈ యొక్క చలివేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంటుంది కావున వార్డు సభ్యులు మరియు ఇతరులు అందరు కూడా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగించుకుంటారని ఈ యొక్క క్లబ్ సభ్యులు కోరుకుంటున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రంథాలయ ప్రేసిడెంట్ వాడు బోయిన గురుమూర్తి, సెక్రెటరీ , సిమ్మ అప్పారావు, జాయింట్ సెక్రెటరీ పి వెంకట్, ఆరకనేజర్ ,సెక్రెటరీ బంగారు రాజు, కమిటీ నెంబర్స్ అప్పు జీవీఎంసీ మల్లికార్జున్, దేవుడు, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ పార్టీ పోరాట ఫలితమే కుల గణనకు కేంద్రం అంగీకారం

## ఎస్పీ నాయకుడు నాగరాజు



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** బహుజన సమాజ్ పార్టీ(బీ ఎస్పీ ) పోరాటానికి కేంద్రప్రభుత్వం దిగొచ్చి కుల గణన చేపడతామని కేంద్రమంత్రి ప్రకటించడం జరిగిందని బిఎస్పి పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బహుజన బొట్టా నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నర్సీపట్నంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీసీల సమస్య ఈ భారతదేశ సమస్య అని మాన్యశ్రీ కాన్షీ రామ్ అనేక సందర్భాల్లో చెబుతూ ఉద్యమాలు చేశారన్నారు. మండల్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలని కాన్షీ రామ్ జంతర్ మంతర్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే బీసీ రిజర్వేషన్ అమల్లోకి వచ్చిందని, అదేవిధంగా కొంతకాలంగా మా పార్టీ చీఫ్ మాయావతి నాయకత్వంలో దేశవ్యాప్తంగా బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో కులగణన చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగిందన్నారు. అంతేకాక జిల్లావ్యాప్తంగా బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది. దీని ఫలితంగానే ఈరోజు బిఎస్పి పార్టీ పోరాటం ఫలించిందని, దీనికి రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సహకరించిన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపడతామని, కేంద్రం ప్రకటించడం జరిగిందన్నారు. కేంద్రం ఇచ్చిన మాట ప్రకటనలకే పరిమితమై అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు కొల్లు గంగాధర్, ఎన్. చిరంజీవి, సంజీవ్ వాడపల్లి పాల్గొన్నారు.

# మధుమతి అనుమానాస్పద మృతి

## వివాహేతర సంబంధమే కారణం



**ఎన్టీఆర్:** ఏపీకి చెందిన ప్రముఖ తెలుగు యూట్యూబర్ మధుమతి అనుమానాస్పద స్థితిలో మృతిచెందడం తీవ్ర కలకలం సృష్టించింది. మధుమతి తన అమ్మమ్మ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే, ఆమె మృతికి వివాహేతర సంబంధమే కారణమని తెలుస్తోంది.

వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లాలోని విస్సన్నపేట మండల పరిధిలోని ఏ కొండూరు గ్రామానికి చెందిన మధుమతి(22) సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండేది. ఇన్‌స్టాగ్రామ్ )లో రీల్స్ చేస్తూ తనకుంటూ ఓ సపరేట్ ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకుంది. అదేవిధంగా లక్షల్లో సబ్‌స్క్రైబర్లు ఆమె సొంతం. ఈ క్రమంలోనే మధుమతికి అప్పటికే వివాహం అయిన ప్రతాప్ )తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త కొన్నాళ్లకు వివాహేతర బంధానికి దారి తీసింది.

అయితే, ఉన్నట్టుండి మధుమతి అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. తాజాగా మధుమతి తన అమ్మమ్మ ఇంటికి వెళ్లగా.. అక్కడే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాగా, తమ కుమార్తె ఆత్మహత్యకు ప్రతాప్ కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అతడిని కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని మధుమతి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# పుణ్యక్షేత్రాల్లో భద్రత వైఫల్యాలు

## అమిత్ షాకు ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు




తిరుపతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమైన దేవాలయాల్లో భద్రత వైపల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. ఏపీలోని పుణ్యక్షేత్రాల్లో పరిపాలనా లోపాలు, భద్రతా వైఫల్యాల వల్ల తరచూ జరుగుతున్న దుర్ఘటనలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు గురువారం లేఖ రాసినట్లు ఎంపీ వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి.. 'విశాఖపట్నం జిల్లా సింహాచలం దేవాలయంలో చందనోత్సవం సందర్భంగా గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. గోడ నిర్మాణంలో సరైన ఇంజనీరింగ్ పద్ధతులు పాటించకపోవడం, నాణ్యత లేని మెటీరియల్ ఉపయోగించడమే ఈ దుర్ఘటనకు కారణం. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీ కూర్మనాథ స్వామి ఆలయంలో భక్తులు పవిత్రంగా భావించే అరుదైన నక్షత్ర తాబేళ్లు అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించాయి. పోస్టుమార్టం చేయకుండానే వాటిని దహనం చేశారు.

తిరుమలలో భద్రతా వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. జనవరి 8న తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శన టికెట్ కౌంటర్ల క్యూ లైన్లలో తొక్కిసలాట జరిగి భక్తులు ప్రాణాలు కోల్పోయిన తర్వాత కూడా టీటీడీ పరిపాలనలో ఎలాంటి మార్పు రాలేదు. ఇటీవల మూడంచెల భద్రత వ్యవస్థను దాటి కొంతమంది భక్తులు పాదరక్షలతో తిరుమల శ్రీవారి ఆలయ సింహద్వారం వరకు వెళ్లారు. టీటీడీ గోశాలలో 100కు పైగా గోవులు మరణించాయి. గోశాల నిర్వహణలో నిర్లక్ష్యం, నాణ్యతలేని దాణా అందించడం, వైద్యసేవల లోపం వల్లే ఈ దారుణం జరిగింది.' అని లేఖలో పేర్కొన్నారు.

# శేషాచలం అడవుల్లో ఎగసిపడుతున్న మంటలు



తిరుమల: శేషాచలం అడవుల్లో మళ్లీ మంటలు చెలరేగాయి. మంటలు ఎగసిపడుతున్నాయి. అన్నమయ్య జిల్లా బాలపల్లి డివిజన్, మొగలిపెంట వద్ద మరోసారి మంటలు వ్యాపించాయి. అటవీశాఖ సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు నాలుగు బృందాలుగా అటవీశాఖ సిబ్బంది యత్నిస్తున్నారు.

ఫారెస్ట్ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగానే మంటలు చెలరేగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు నివారణకు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టలేదు అటవీప్రాంతంలోకి అనుమతి లేకుండా ఎవ్వరు వెళ్లరాదని అధికారులు అంటున్నారు.

కాగా, గత ఏడాది కూడా శేషాచలం అడవుల్లో మంటలు చెలరేగిన సంగతి తెలిసిందే. పాపవినాశనం వైపు మంటలు వేగంగా వ్యాపించాయి. కోరుట్ల అటవీ ప్రాంతం, కాకులకొండల్లో భారీగా మంటలు వ్యాపించాయి. వేలాది ఎకరాల్లో అడవీ సంపద దగ్ధమైంది.

# 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల 4 నెలల బకాయి జీతాలు, సమస్యలపై నిరసన

## అనకాపల్లి డిఎం హెచ్వో కార్యాలయం వద్ద ఆందోళన




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం) ఆధ్వర్యంలో నడుస్తున్న 102 తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ కెప్టెన్ల సమస్యలు పరిష్కారం చేయాలని శుక్రవారం ఎన్టీఆర్ వైద్యాలయం ముందు నిరసన తెలియజేశారు. 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ 10 ఏళ్ళుగా కనీస వేతనాలు లేక, ఉద్యోగ భద్రత వంటి సమస్యల పరిష్కారం కాకుండా ఉన్నాయని, ఈ సమస్యలు పరిష్కారం కై అరవిందో యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 4 నెలల నుంచి జీతాలు లేక ఉద్యోగులందరూ అలమటిస్తున్న కనీసం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు, ఇంక్రిమెంట్లు, పని ఒత్తిడి తదితర డిమాండ్లపై చేస్తే ఈ పోరాటాన్ని మే 20వ తేదీ లోపు సమస్యలు పరిష్కారం కాకపోతే మే 20 నుంచి సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నర్సింగరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

2nd pages11.qxd 5/2/2025 8:13 PM Page 8






# భారత లిఫ్టర్లకు రెండు కాంస్యాలు



మా (పెరూ): ప్రపంచ జూనియర్, యూత్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో రెండు కాంస్య పతకాలు చేరాయి. యూత్ బాలికల 40 కేజీల విభాగంలో జోత్స్న సబార్ కాంస్యం నెగ్గింది. స్నాచ్‌లో 56 కేజీలు.. క్లీన్ అండ్ జెర్క్‌లో 72 కేజీలు ఎత్తిన ఆమె.. మొత్తం 129 కేజీలతో మూడో స్థానంలో నిలిచింది. క్లీన్ అండ్ జెర్క్‌లో రజతం కూడా జోత్స్న సొంతమైంది. యూత్ బాలుర 49 కేజీల విభాగంలో హర్షవర్ధన్ సాహు కూడా కంచు సొంతం చేసుకున్నాడు. స్నాచ్‌లో 87 కేజీలు.. క్లీన్ అండ్ జెర్క్‌లో 110 కేజీలు ఎత్తిన అతడు.. మొత్తంగా 197 కేజీలు లిఫ్ట్ చేశాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో టోటల్ లిఫ్ట్‌తో పాటు స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్‌లోనూ విడిగా పతకాలు ఇస్తారు.

**ఆసియా బాక్సింగ్‌లో మరో 4 స్వర్ణాలు**

అమ్మాన్ (జోర్డాన్): ఆసియా అండర్-15, అండర్-17 ఛాంపియన్‌షిప్‌ను భారత్ రెండో స్థానంతో ముగించింది. చివరిరోజు మరో నాలుగు స్వర్ణాలు ఖాతాలో చేరాయి. అండర్-17 బాలికల్లో ఖుషీచంద్ (46 కేజీ), అహానాశర్మ (50 కేజీ), జన్నత (54 కేజీ), అన్షిక (80 కేజీలపైన) స్వర్ణాలు గెలిచారు. సిమర్‌జీత్ కౌర్ (60 కేజీ), హర్షిక (63 కేజీ) రజతాలతో సరిపెట్టుకున్నారు. అండర్-17 బాలుర విభాగంలో దేశాంశ్ (80 కేజీ) రజతంతో సరిపెట్టుకున్నాడు. ఫైనల్లో అతడు 0-5తో రసెుబెక్ (కజకిస్థాన్) చేతిలో ఓడాడు. ఈ టోర్నీలో 15 స్వర్ణాలు, 6 రజతాలు, 22 కాంస్యాలతో భారత్ రెండో స్థానంలో నిలిచింది.

# నా మీద అతడి ప్రభావం చాలా ఉంది: విరాట్ కోహ్లీ



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు 18 ఏళ్లుగా విరాట్ కోహ్లీ ప్రయాణం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతోనే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆర్సీబీ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో కోహ్లీ తన మనసులోని మాటలను పంచుకున్నాడు. దీనికి సంబంధించిన ట్రైలర్‌ను ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ వీడియోలో కోహ్లీ తనను ప్రభావితం చేసిన ఓ మాజీ క్రికెటర్ గురించి వివరించాడు.

'నేను ఇప్పటివరకు కలిసి ఆడిన ప్లేయర్లలో అందరికన్నా నా మీద మార్క్ బౌచర్ ప్రభావం ఎక్కువగా ఉంది. నేను అడగకుండానే అతడు నాకు ఎన్నో విలువైన సలహాలు, సూచనలు చేస్తుండేవాడు. నా బ్యాటింగ్‌లో లోపాలను గుర్తించి, సరిదిద్దుకునేందుకు సాయం చేస్తుండేవాడు. నేను భవిష్యత్తులో అద్భుతంగా రాణిస్తానని ముందే ఊహించాడు. తను వ్యాఖ్యాతగా మారేనాటికి నేను కచ్చితంగా టీమ్‌ఇండియా తరఫున ఆడతానని చెప్పేవాడు. ఇలా నిత్యం అతడు నన్ను ప్రోత్సహిస్తూ ఉండేవాడు. అతడు నాతో జరిపే సంభాషణలు నాలో ఎప్పుడూ ఎంతో ప్రేరణను కలిగిస్తుండేవి' అని విరాట్ కోహ్లీ గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నాడు.

# అమరావతి సభకు సైకిల్‌పై ఎంపీ కలిశెట్టి



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. రాజధాని పునఃనిర్మాణ వేడుకకు శుక్రవారం ఉదయం నుంచే అమరావతి ప్రాంత రైతులతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వినూత్నంగా సైకిల్‌పై వచ్చి ఆకట్టుకున్నారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు కృతజ్ఞతగా సైకిల్‌పై వచ్చినట్టు కలిశెట్టి తెలిపారు.


# వయోజనులు గతానికి వారదులు మరియు భవిష్యత్తుకు మార్గదర్శకులు

- మనం వారి మార్గదర్శకత్వాన్ని విలువైనదిగా పరిగణించాలి
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**అనకాపల్లి/కశింకోట, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శుక్రవారం (మే 2, 2025) రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం జరిగిన 'ఏజింగ్ విత్ డిగ్నిటీ' కార్యక్రమానికి భారత రాష్ట్రపతి హాజరయ్యారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ పోర్టల్ ప్రారంభం, సీనియర్ సిటిజన్స్ హోమ్‌ల వర్చువల్ ప్రారంభోత్సవం, సహాయాలు మరియు సహాయక పరికరాలు పంపిణీ చేసారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కొరకు ప్రతిజ్ఞ చేసారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన సీనియర్ సిటిజన్స్ హోమ్ ల వర్చువల్ గా ప్రారంభోత్సవంలో భాగంగా అనకాపల్లి జిల్లా కసింకోట మండలం జి.భీమవరం గ్రామంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ వారిచే నిర్వహించనున్న సీనియర్ సిటిజన్ హోమ్ ను గౌరవ భారత రాష్ట్రపతి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని అన్నారు. నేటి పోటీతత్వం మరియు వేగవంతమైన జీవితంలో, సీనియర్ సిటిజన్ల మద్దతు, ప్రేరణ మరియు మార్గదర్శకత్వం మన యువతరానికి చాలా ముఖ్యమైనవని రాష్ట్రపతి అన్నారు. సీనియర్ సిటిజన్లకు ఉన్న అనుభవాలు మరియు జ్ఞానం యువతరానికి సంక్లిష్టమైన సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయపడుతుందన్నారు. వృద్ధులు గతానికి ఒక వారధి లాంటివారని, భవిష్యత్తుకు కూడా మార్గదర్శకులని రాష్ట్రపతి అన్నారు. మన వృద్ధులు తమ వృద్ధాప్యాన్ని గౌరవంగా, చురుగ్గా జీవించేలా చూసుకోవడం ఒక దేశంగా మన సమిష్టి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా సీనియర్ పౌరులకు సాధికారత కల్పిస్తోందని, తద్వారా వారు జీవితంలోని అన్ని అంశాలలో చురుకుగా పాల్గొనవచ్చనన్నారు. వృద్ధుల ఆనందం మరియు శ్రేయస్సు కోసం అందరు పౌరులు తమను తాము అంకితం చేసుకోవాలని, వారి మార్గదర్శకత్వాన్ని విలువైనదిగా పరిగణించాలని మరియు వారి విలువైన సహవాసాన్ని ఆస్వాదించాలని ఆమె కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహిళలు, బాలలు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమశాఖ రాష్ట్ర కార్యదర్శి ఎ. సూర్యకుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ రాష్ట్రపతి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో బారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ పోర్టల్ మరియు దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్స్ హోమ్ ల వర్చువల్ ప్రారంభోత్సవం జరిగిందని తెలిపారు. అందులో బాగంగా అనకాపల్లి జిల్లా కసింకోట మండలం జి.భీమవరం గ్రామంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ వారిచే నిర్వహించనున్న సీనియర్ సిటిజన్ హోమ్ ను గౌరవ భారత రాష్ట్రపతి వర్చువల్ గా ప్రారంభించారన్నారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పధకాలు అమలు చేస్తున్నాయని, అందరూ ఈ పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. పది సంవత్సరాల తరువాత ఈ సంవత్సరం రాష్ట్రానికి కొత్తగా 15 సీనియర్ సిటిజన్ గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ పధకాలు వినియోగించుకొనుటకు గాను అవసరమైన సీనియర్ సిటిజన్ కార్డులను గత నెలరోజులలో లక్ష కార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్డులు అవసరమైన వారు వారి సంబంధిత గ్రామ/వార్డు సచివాలయంలో గాని, లేదా వయోవృద్ధుల సంక్షేమశాఖ కార్యాలయంలోగాని, ఆన్లైన్ పోర్టలులో గాని ధరఖాస్తు చేసుకొని పొందవచ్చునని ఆమె తెలిపారు. సంవత్సరానికి అయిదు లక్షల రూపాయలు వైద్య ఇన్సూరెన్స్ సదుపాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబంలో వయోవృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని, వారి యోగ క్షేమాలు, బాగోగులు చూసుకోవలసిన బాధ్యత వారి పిల్లలు, కుటుంబ సభ్యులపై ఉందన్నారు. వారికి అవసరమైన ఉపకరణాలు అందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సంచాలకులు ఎ. రవిప్రకాష్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు బి.ఆశయ్య, పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ ఫాస్టిక్స్ నిర్వాహకురాలు డి.రజని, సెక్రటరీ ఎమ్. సత్యవాణి, మహిళా,శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె. అనంతలక్ష్మి, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.




కాళేశ్వరంలో గోదావరి మరియు ప్రాణహిత నదులు భూగర్భ సరస్వతి నదితో కలిసే పవిత్ర సంగమం వద్ద ప్రత్యేకంగా నిర్వహించబడే సరస్వతి పుష్కరాలు ప్రత్యేకమైన మరియు పురాతనమైన ఆధ్యాత్మిక కార్యక్రమం.

**కాళేశ్వరం యాత్ర** :విశాఖపట్నంలో బయలుదేరి డైరెక్ట్ గా కాళేశ్వరం వెళ్లి వచ్చుటకు **ఒక మనిషికి సూపర్ లగ్జరీ కు:2500/- అల్ట్రా డీలక్స్ కు:2350/-ఇంద్ర సర్వీస్కు:3000/-** గా నిర్ణయించబడినవి .

టికెట్స్ కావలసిన వారు ఆన్లైన్లో **https://www.apsrtconline.in/** వెబ్ సైటు లో విశాఖపట్నం – కాళేశ్వరం రూట్ సెలెక్ట్ చేసి సీట్స్ రిజర్వ్ చేసుకోగలరు.

కాళేశ్వరం డైరెక్ట్ స్పెషల్ బస్సు లు 14.05.2025, 16.05.2025 మరియు 17.05.2025 తారీఖులలో విశాఖపట్నం నుండి బయలుదేరును.

**34 మంది కలిసి వచ్చినచో వారికి అనుకూలమైన రోజున బస్సు బయలుదేరును (జిఎస్టి 5% అదనం).**

**టికెట్ కావలసిన** వారు ఆన్లైన్లో బుక్చేసుకొవచ్చును మరియు ద్వారకాబస్సుస్టేషన్, విశాఖపట్నం రిజర్వేషన్ కౌంటర్ నందు కూడా బుక్ చేసుకునే సౌకర్యం కలదు

ప్రయాణీకుల ఇష్ట ప్రకారం భద్రాచలం యాత్ర లేదా విజయవాడ , యాదాద్రి యాత్రలు కూడా చేర్చి ఈ స్పెషల్స్ నడపబడును

వివరములుకొరకు Mobile Nos. 9959225602, 9052227083, 9959225594, 9100109731 నందు సంప్రదించగలరు.


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com